

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 404 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 28 ఏప్రిల్ 2025 | వెల : 4/-



## తెలంగాణకు విలన్ నంబర్-1

# కాంగ్రెస్సే

### కాంగ్రెస్ సర్కార్‌కు కేసీఆర్ వార్నింగ్

- ఒక్కడిగా బయల్దేరి తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టాను
- 25 ఏళ్లనాడు గులాబీ జెండా ఎగరేశాం
- ఉద్యమంతో తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నాం
- అందరూ అశ్చరపోయేలా పదేళ్లపాటు తెలంగాణను పాలించాం
- తెలంగాణ ఉద్యమం నుంచి వెనక్కిపోతే నన్ను రాళ్లతో కొట్టి చంపమని చెప్పా
- ఆనాడు పదవుల కోసం టీడీపీ, కాంగ్రెస్ వాళ్లు.. పెదవులు మూశారు
- బీఆర్ఎస్ నేతలు పదవులను త్యాగం చేశారు
- ప్రజలు ప్రాణం పోసి ఊపిరి ఊదితే అద్భుతమైన ఉద్యమాన్ని నిర్మించాం
- బలవంతంగా ఆనాడు తెలంగాణను ఆంధ్రాలో విలీనం చేసింది కాంగ్రెస్సే
- కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణను సాధించుకున్నాం..

## భారీగా ఐఏఎస్‌ల

# బదిలీలు

### తెలంగాణ కొత్త సీఎస్‌గా కే రామకృష్ణారావు



- ప్రస్తుతం ఆయన తెలంగాణ ప్రభుత్వంలోనే ఆర్థిక ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా కొనసాగుతున్నారు.
- ప్రస్తుత సీఎస్ శాంతికుమారి ఈ నెల 30 పదవీ విరమణ
- పరిపాలనలో ప్రక్షాళన దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్పులు

**హైదరాబాద్**

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి కె. రామకృష్ణారావును నియమించింది. ప్రస్తుత సీఎస్ శాంతికుమారి ఈ నెల 30 పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కొత్త సీఎస్ నియామకంపై గత కొంత కాలంగా ప్రభుత్వం - మిగతా3లో



## భారతీయుడి రక్తం మరిగిపోతుంది..

- వారికి ఊహించని శిక్ష ఖాయం: మోదీ
- ఈ దాడి సూత్రధారులకు కఠినమైన.. వారు ఊహించని శిక్ష పడుతుంది
- కశ్మీర్‌లో జరుగుతున్న అభివృద్ధిని చూడలేకనే ఉగ్రవాద సూత్రదారులు దాడులు చేశారు
- ప్రపంచం మొత్తం 140 కోట్ల భారతీయులతో కలిసి, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మా పోరాటానికి మద్దతుగా ఉంది.
- ప్రధాని నరేంద్ర మోదీ

## నక్సలిజాన్ని మా ప్రభుత్వం శాంతిభద్రతల అంశంగా

# పరిగణించదు

- శాంతి భద్రతల అంశంగా పరిగణించదు
- నక్సల్స్‌తో చర్చలు జరిపిన అనుభవం జానారెడ్డికి ఉంది
- ఈ అంశంపై జానారెడ్డి సలహాలు, సూచనలు తీసుకొని, మంత్రులతో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటాం
- సీఎం రేవంత్‌తో శాంతి చర్చల కమిటీ నేతల సమావేశం



**హైదరాబాద్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శాంతి చర్చల కమిటీ నేతలు సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ తో వారు భేటీ అయ్యారు. సీఎం రేవంత్ తో బేటీ అయిన వారిలో జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, దుర్గా ప్రసాద్, జంపన్న, రవిచందర్ లు ఉన్నారు. మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మావోయిస్టులపై కాల్పుల విరమణకు కేంద్రాన్ని ఒప్పించాలని సీఎం రేవంత్ ను వారు కోరారు. ఈ మేరకు సీఎం రేవంత్ కు వినతి పత్రం అందజేశారు శాంతి చర్చల కమిటీ నేతలు. - మిగతా3లో

## ఈఎన్‌సీ హరి రామ్‌కు 14 రోజుల రిమాండ్



- రూ. 200 కోట్లకుపైగా అక్రమ ఆస్తులు
- హరి రామ్ ఇంటితోపాటు ఏకకాలంలో బంధువుల ఇళ్లల్లోనూ ఏసీబీ అధికారులు సోదాలు
- కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల మార్పు వ్యవహారంలో భారీ స్థాయిలో అవినీతి
- ఇందులో హరిరామ్ కీలకపాత్ర షోషించారనే ఆరోపణలు

**హైదరాబాద్**

కాలేశ్వరం ప్రాజెక్టు ఇంజినీరింగ్ చీఫ్ ఈఎన్‌సీ హరి రామ్ ఇంట్లో ఏసీబీ సోదాలు ముగిసాయి. అనంతరం పోలీసులు ఆయనను అర్ధరాత్రి సమయంలో జడ్జి ముందు ప్రవేశపెట్టారు. విచారణ జరిపిన న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు. రూ. 200 కోట్లకుపైగా అక్రమ ఆస్తులు కలిగి ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. హరి రామ్ ఇంటితోపాటు ఏకకాలంలో బంధువుల ఇళ్లల్లోనూ ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. - మిగతా3లో

## ఇరాన్ నౌకాశ్రయంలో

# పేలుళ్లు



- 28కి పెరిగిన మృతుల సంఖ్య
- సహాయక చర్యల్లో మొత్తం నాలుగు ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్స్
- ఇరాన్‌లోని అతిపెద్ద నౌకాశ్రయంలో ఈ పేలుడు సంభవించింది
- పేలుడు ధాటికి సమీపంలోని భవనాల అద్దాలు ధ్వంసం అయ్యాయి.



## ఎనీటైమ్.. ఎనీవేర్..:

# ఇండియన్ నేవీ

- ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ పై కఠినమైన ఆంక్షలకు సిద్ధమైన భారత్..
- ఎల్ఓసీ(నియంత్రణ రేఖ) వెంబడి కాల్పుల విరమణ ఉల్లంఘనలకు పాల్పడుతోంది పాకిస్తాన్
- ఏ క్షణంలోనైనా పాకిస్తాన్ నుంచి ముప్పు పొంచి ఉందన్న క్రమంలో నేవీ సిద్ధమైంది.

# ఎప్పటి నుంచి ప్లాన్ చేశార్రా.. ఉగ్రదాడి కోసం 22 గంటలు నడిచారా..



దేశం ఉలిక్కిపడేలా చేసిన పహల్గామ్ ఉగ్రవాద దాడి గురించి రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తుంది. ఏప్రిల్ 22న జరిగిన భయంకరమైన దాడిలో 26 మందికిపైగా బలిగొన్న ఉగ్రవాదులు, కోకెర్నాగ్ అడవుల నుంచి సుందరమైన బైసరన్ లోయకు వచ్చేందుకు ముందే పెద్ద ప్లాన్ వేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో దాదాపు 20 నుంచి 22 గంటలు అడవుల్లో నడిచి, కొండల్లో ట్రెక్కింగ్ చేస్తూ వచ్చినట్లు ఆయా వర్గాలు తెలిపాయి. దాడి సమయంలో ఉగ్రవాదులు రెండు మొబైల్ ఫోన్‌లను లాక్కున్నారని తెలిపారు. ఒకటి స్థానిక నివాసిది కాగా, మరొకటి పర్యాటకుడికి చెందినది. ఈ మారణహోమంలో నలుగురు దాడి చేసేవారు పాల్గొన్నారని వెల్లడించారు. వారిలో ముగ్గురు పాకిస్తాన్ ఉగ్రవాదులు కాగా, ఒక స్థానిక ఉగ్రవాది ఆదిల్ థోకర్ ఉన్నారు.

**దాడి సమయంలో**

2018లో ప్రారంభంలో తీవ్రవాదానికి గురైన తర్వాత హిజ్బుల్ ముజాహిదీన్‌లో చేరిన థోకర్, పలు పత్రాలను ఉపయోగించి పాకిస్తాన్‌కు వెళ్లాడు. అక్కడ అతను 2024లో కాశ్మీర్ లోయకు తిరిగి రావడానికి ముందు లష్కరే తోయిబాతో యుద్ధ శిక్షణ పొందాడు. తిరిగి వచ్చినప్పటి నుంచి థోకర్ పాకిస్తాన్ ఉగ్రవాదులకు లాజిస్టిక్‌లను అందించడం వంటి పనులను నిర్వహిస్తున్నాడు. దీంతో ఆ ప్రాంతంలో ప్రమాదకరమైన మార్గదర్శిగా మారిపోయాడు. దాడి సమయంలో ఉగ్రవాదులు %ూఖ-47, వీ%4 అస్సాల్ట్ రైఫిల్స్‌ను ఉపయోగించారని ఫోరెన్సిక్ విశ్లేషణ నిర్ధారించింది. స్వాధీనం చేసుకున్న కార్ట్రిడ్జ్‌లు కీలకమైన ఆధారాలను అందిస్తున్నాయి.

**అన్ని దిశల్లోకి**

సమీపంలోని దుకాణాల వెనుక నుంచి ఇద్దరు ఉగ్రవాదులు బయటకు వచ్చి, పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో నలుగురిని కాల్చి చంపే ముందు బాధితులను కల్మా పఠించమని ఆదేశించారని చెబుతున్నారు. ఆ క్రమంలో పర్యాటకులు తప్పించుకోవడానికి అన్ని దిశల్లోకి పరిగెత్తారు. కానీ అదే సమయంలో మిగిలిన ఇద్దరు ఉగ్రవాదులు జిప్‌లైన్ ప్రాంతం దగ్గర నుంచి వచ్చి కాల్పులు జరిపారు. ఇది రక్తపాతాన్ని మరింత తీవ్రతరం చేసింది. ఈ ఘటనపై కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు జాతీయ దర్యాప్తు సంస్థ అధికారికంగా దర్యాప్తు ప్రక్రియను ప్రారంభించింది.

**ఫోరెన్సిక్ మద్దతుతో**

ఉగ్రవాద నిరోధక సంస్థ బృందాలు బుధవారం నుంచి దాడి జరిగిన ప్రాంతంలో మోహరించి, సీనియర్ అధికారుల పర్యవేక్షణలో ఆధారాల కోసం అన్వేషణను ముమ్మరం చేసింది. దర్యాప్తులో భాగంగా ఉగ్రవాదుల కార్యకలాపాల విధానాన్ని అర్థం చేసుకోవడానికి లోయలోని ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లను నిశితంగా పరిశీలిస్తున్నారు. ఫోరెన్సిక్ నిపుణుల మద్దతుతో %చీ×ూ% అధికారులు ఇటీవలి సంవత్సరాలలో కాశ్మీర్‌లో జరిగిన అత్యంత ఘోరమైన దాడులలో ఒకటైన ఉగ్రవాద కుట్రను బట్టబయలు చేయడానికి ఆధారాల కోసం మొత్తం బైసారన్ లోయను జల్లెడ పడుతున్నారు.

# ఆలయ దర్శనం కోసం వెళ్తుండగా ప్రమాదం.. 11 మంది మృతి, ముగ్గురికి గాయాలు



మధ్యప్రదేశ్‌లోని మందసౌర్‌లో ఘోర ప్రమాదం జరిగింది. వేగంగా వెళ్తున్న ఎకో వ్యాన్.. బైక్‌ను ఢీకొట్టి అనుకోకుండా వెళ్లి బావిలో పడిపోయింది. అదే సమయంలో గమనించి వారిని కాపాడటానికి బావిలోకి దిగిన వ్యక్తి కూడా తిరిగి రాలేదు. ఇప్పటివరకు ఈ ఘటనలో 11 మంది మరణించగా, మరో ముగ్గురు గాయపడ్డారు. మాందసౌర్ జిల్లాలోని నారాయణగఢ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో బైక్ రైడర్, కారు ప్రయాణీకులు సహా 11 మంది మరణించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. కారులో ఉన్న వారందరూ రత్లాంకు చెందినవారని చెబుతున్నారు.

**సాయం కోసం వెళ్లి..**


సమాచారం అందుకున్న మధ్యప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జగదీష్ దేవ్డా, డీఐజీ మనోజ్ కుమార్ సింగ్ కూడా ఘటనా స్థలానికి చేరుకుని అధికారులకు సూచనలు ఇచ్చారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో మంద్‌సౌర్ జిల్లాలోని నారాయణ్‌గఢ్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని బుధ తకర్వత్ క్రాసింగ్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అదుపుతప్పిన ఎకో వ్యాన్ మొదట బైక్‌ను ఢీకొట్టి, ఆపై తెరిచి ఉన్న బావిలో పడిపోయింది. అదే సమయంలో వారిని రక్షించడానికి బావిలోకి దిగిన దౌర్వాడి నివాసి మనోహర్ సింగ్ అనే యువకుడు కూడా గ్యాస్ లీకేజీతో ఊపిరాడక మరణించాడు. అబాఖేడి నివాసి బైక్ రైడర్ గోబర్ సింగ్ మృతి చెందినట్లు అక్కడికక్కడే నిర్ధారించారు. వ్యాన్‌లో ప్రయాణిస్తున్న మరో వ్యక్తి, అతన్ని రక్షించడానికి బావిలోకి దిగిన ఒక గ్రామస్తుడు కూడా ప్రాణాలు కోల్పోయారు.

**ఆలయ దర్శనం కోసం వెళ్లి..**

ఉజ్జయిని జిల్లాలోని ఉన్హెల్ నుంచి నీముచ్ జిల్లాలోని మానస ప్రాంతంలో ఉన్న అంతర్రీ మాత ఆలయాన్ని సందర్శించడానికి వెళ్తున్న వ్యాన్‌లో 11 మందికి పైగా ఉన్నారు. ప్రమాదంలో గాయపడిన మూడేళ్ల బాలికతో సహా నలుగురిని సురక్షితంగా రక్షించి మాండ్‌సౌర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఘటన గురించి సమాచారం అందిన వెంటనే ఉప ముఖ్యమంత్రి జగదీష్ దేవ్డా, కలెక్టర్ అదితి గార్గ్, ఎస్పీ అభిషేక్ ఆనంద్, అదనపు ఎస్పీ గౌతమ్ సోలంకి, ఎస్డీఓపీ నరేంద్ర సోలంకి ఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు వేగంగా జరుగుతున్నాయి. డ్రైవర్ వ్యాన్ పై నియంత్రణ కోల్పోయిన క్రమంలోనే ఇలా జరిగిందని అధికారులు చెబుతున్నారు.

# కర్రెగుట్టలో మావోయిస్టుల గుహ.. 1000 మంది ఉండేలా నీటి సౌకర్యం..

**చర్ల:** తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ మధ్య ఆపరేషన్ కర్రె గుట్టల్లో భాగంగా భద్రతా బలగాలు కీలక ముందడుగు వేశాయి. ఐదు రోజుల సెర్చ్ ఆపరేషన్‌లో తాజాగా మావోయిస్టుల కీలక స్థావరమైన బంకర్‌ను బలగాలు గుర్తించాయి. ఈ గుహ గురించి కీలక విషయాలను వెల్లడించాయి. వివరాల ప్రకారం.. కర్రెగుట్టలో మావోయిస్టుల బంకర్(గుహ)ను భద్రతా బలగాలు గుర్తించాయి. ఇక, ఆ గుహలో దాదాపు 1000 మంది సురక్షితంగా ఉండేలా ప్రదేశం ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. గుహలో నీటి సౌకర్యం కూడా ఉన్నట్టు తెలుస్తోంది. అయితే, భద్రతా బలగాల రాకను పసిగట్టిన మావోయిస్టులు.. అక్కడి నుంచి మకాం మార్చినట్టు సమాచారం. మరోవైపు.. కర్రె గుట్టలో అనేక గుహలు ఉండటంతో భద్రతా బలగాలకు సవాళ్లు ఎదరవుతున్నాయి. తాజాగా బంకర్(గుహ)కు సంబంధించి వీడియోలను భద్రతా బలగాలు విడుదల చేశాయి. ఇదిలా ఉండగా.. కర్రెగుట్టల్లో భద్రతా బలగాలు ఐదో రోజు కూంబింగ్ కొనసాగించాయి.



సాయంత్రం 4 గంటలు కాగానే చీకటి పడటం.. 5 అడుగుల దూరంలో మనిషి కూడా కనిపించనంత దట్టమైన అడవి ఉండటంతో ఈ ప్రాంతాన్ని మావోయిస్టులు తమకు అత్యంత సురక్షితంగా భావిస్తారు. ఇలాంటి చోట ఆపరేషన్ బలగాలకు కత్తిమీద సాముగా మారింది. గల్గం అడవుల్లో మావోయిస్టులు అమర్చిన ఐఈడీ పేలి ఒక డీఆర్‌జీ జవాన్‌కు గాయాలు కాగా బీజాపూర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ములుగు జిల్లా వెంకటాపురం సరిహద్దును కేంద్రంగా చేసుకొని ఛత్తీస్‌గఢ్‌లోని కొత్తపల్లి మొదలుకొని భీమారంపాడు, కస్తూరిపాడు, చినఉట్లపల్లి, పెదఉట్లపల్లి, పూజారికాంకేర్, గుంజపర్తి, నంబి, ఎలిమిడి, నడిపల్లి, గల్గంలో ప్రధానంగా ఆపరేషన్ కొనసాగుతోంది. రుద్రారం వరకు 90 కి.మీ. పొడవున ఉన్న కర్రెగుట్టలను తమ అధీనంలోకి తెచ్చుకునేందుకు వేల సంఖ్యలో బలగాలు జల్లెడ పడుతూ కొండలపైకి చేరుకునే ప్రయత్నం చేస్తున్నాయి. అతి కష్టం మీద శనివారం సాయంత్రం కొంతమేరకు ఎక్కగలిగిన బలగాలు మావోయిస్టులు తలదాచుకున్నట్లు భావిస్తున్న సొరంగాన్ని గుర్తించాయి. ఇప్పటి వరకు ముగ్గురు మహిళా మావోయిస్టుల మృతదేహాలను, ఆయుధాలను, పెద్దఎత్తున పేలుడు సామగ్రిని స్వాధీనం చేసుకున్నామని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.

# ఇరాన్ నౌకాశ్రయంలో పేలుళ్లు..

ఇరాన్‌లోని అత్యాధునిక షాహిద్ రజాయీ నౌకాశ్రయంలో శనివారం సంభవించిన భారీ పేలుళ్లలో మృతిచెందిన వారి సంఖ్య 28కి పెరిగింది. ఈ ఘటనలో సుమారు 750 మందికిపైగా గాయపడ్డారు. పేలుడులో పెద్దఎత్తున చెలరేగిన మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. దాదాపు 10 గంటలకుపైగా శ్రమించి మంటలను ఆర్పాల్సి వచ్చింది. సహాయక చర్యల్లో మొత్తం నాలుగు ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ పాల్గొన్నాయని హెర్మోజ్గాన్ రెడ్ క్రెసెంట్ సొసైటీ చీఫ్ ముక్తార్ సలాహ్‌షౌర్ చెప్పారు. చాలా కంటెయినర్లు పేలడంవల్ల ఈ దుర్ఘటన జరిగిందని హెర్మోజ్గాన్ ప్రావిన్స్ క్రైసిస్ మేనేజ్‌మెంట్ అథారిటీ చీఫ్ మెహ్రదద్ హస్సన్ జదేహ్ చెప్పారు. గాయపడిన వారు వేర్వేరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఇరాన్‌లోని అతిపెద్ద నౌకాశ్రయంలో ఈ పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి సమీపంలోని భవనాల అద్దాలు ధ్వంసం అయ్యాయి. ఒక భవనం నేలకూలింది. దట్టమైన నల్లటి పొగ వ్యాపించింది. పేలుడు నేపథ్యంలో ఘటనాస్థలానికి సమీపంలో ఉన్న పాఠశాలలు, కార్యాలయాలను తాత్కాలికంగా మూసివేశారు. అయితే ఇది దాడి కాదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ ఇప్పటికే స్పష్టంచేశారు. పోర్టులో నిల్వ ఉన్న కొన్ని కంటెయినర్లు పేలడంతో ప్రమాదం జరిగిందని స్థానిక విపత్తు నిర్వహణ అధికారి మెహర్దాద్ హసన్జాదే చెప్పారు. ఈ ఘటనకు అసలు కారణాలు తెలియాల్సి ఉందన్నారు. పేలుళ్లకు కారణం తెలుసుకోవడం కోసం దర్యాప్తు కొనసాగుతోందని చెప్పారు. అయితే క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు.

## ఎనీటైమ్.. ఎనీవేర్..: ఇండియన్ నేవీ

**న్యూఢిల్లీ:**



ఎనీటైమ్(ఎప్పుడైనా).. ఎనీవేర్(ఎక్కడైనా).. ఎనీహౌ(ఏమైనా సరే) సందేశం పంపింది ఇండియన్ నేవీ. పెహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ పై కఠినమైన ఆంక్షలకు సిద్ధమైన భారత్.. ఆ మేరకు చర్యలను వేగవంతం చేసింది. అయితే పాకిస్తాన్ మాత్రం సరిహద్దుల్లో కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. భారత ఆర్మీని రెచ్చగొట్టే ప్రయత్నంలో భాగంగా ఎల్ఓసీ(నియంత్రణ రేఖ) వెంబడి పాకిస్తాన్ పదేపదే కాల్పుల విరమణ ఉల్లంఘనలకు పాల్పడుతోంది. ఈ దాడులను భారత్ సమర్థవంతంగా తిప్పికొడుతూ పాకిస్తాన్ దుశ్చర్యలపై ఓ కన్నేసి ఉంచింది. ఈ క్రమంలోనే పాకిస్తాన్ ఇంకా ఏమైనా హద్దు మీరితే గట్టిగానే బదులివ్వడానికి భారత్ సిద్ధమైంది. దీనిలో భాగంగా భారత యుద్ధనౌకలు అరేబియా సముద్రంలో సైనిక విన్యాసాలను ఆరంభించాయి. ఏ క్షణంలోనైనా పాకిస్తాన్ నుంచి ముప్పు పొంచి ఉందన్న క్రమంలో నేవీ సిద్ధమైంది. లాంగ్ రేంజ్ కచ్చితమైన దాడులకు భారత్ సిద్ధంగా ఉన్నట్లు నేవీ స్పష్టం చేసింది. దేశ ప్రయోజనాలను కాపాడటానికి తాము యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని ఇండియన్ నేవీ.. పాకిస్తాన్ కు హెచ్చరికలు పంపింది. ఎనీటైమ్.. ఎనీవేర్.. ఎనీహౌ అంటూ నేవీ తన ' ఎక్స్' ద్వారా ఒక మెస్సేజ్ ను పంపింది. గత మంగళవారం(ఏప్రిల్ 22వ తేదీ) పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిలో టూరిస్టులు 26మంది వరకూ ప్రాణాలు కోల్పోయారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. పాకిస్తాన్ సహకారంతోనే ఉగ్రదాడులు జరుగుతున్నాయని పసిగట్టిన భారత్.. అందుకు అనుగుణంగా స్ట్రాంగ్ మెస్సేజ్ పంపింది. సింధూ జలాలను నిలిపివేతతో పాటు పాకిస్తాన్ జాతీయులు దేశం నుంచి విడిచి వెళ్లిపోవాలని ఆంక్షలు విధించింది.

## సీఎం సార్.. మీరు నిజంగా 'పాకిస్తాన్ రత్న'



**బెంగళూరు:** పాకిస్తాన్‌తో యుద్ధం చేయాల్సిన అవసరం ఇప్పుడు లేదని. భారత్ శాంతిప్రియ దేశం. కశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిలో 26 మంది పర్యాటకులు చనిపోవడానికి దేశ అంతర్గత భద్రత, ఇంటెలిజెన్స్ శాఖల వైఫల్యమే కారణమని సిద్దరామయ్య ఆరోపించారు. వేలాది మంది పర్యాటకులు సంచరించే స్థలంలో వారికి తగిన భద్రతను కల్పించాల్సిందన్నారు. ఆ భద్రత లేనందునే ఈ ఘోరం జరిగిందన్నారు. భద్రత ఉందనుకొని ప్రజలు కశ్మీరుకు వెళ్లి మృత్యువాత పడ్డారని దుయ్యబట్టారు. ఇప్పుడు ఎలాంటి చర్యలు తీసుకున్నా పోయిన ప్రాణాలను వెనక్కు తెచ్చివ్వగలరా అని ప్రధాని మోదీని విమర్శించారు. సిద్ధరామయ్య.

**మీరు నిజంగా 'పాకిస్తాన్ రత్న'**

దీనిపై కర్ణాటక బీజేపీ తీవ్రంగా మండిపడింది. పాకిస్తాన్ లో , పాకిస్తాన్ బోర్డర్ లో సిద్ధరామయ్య పేరు మారుమ్రోగుతోంది. ' మీరు పాకిస్తాన్ రత్న' కర్ణాటక బీజేపీ ధ్వజమెత్తింది. మన దేశానికి తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ గురించి ప్రస్తావించిన బీజేపీ చీఫ్ బీవై విజయేంద్రన్... పాకిస్తాన్ కు అనుకూలంగా సింధు జల ఒప్పందంపై సంతకం చేసినప్పుడు పాకిస్తాన్ చాలా సంతోషం ఉంది. కాబట్టే అప్పుడు రావల్పిండి వీధ/ల్లో నెహ్రూను ఓపెన్ జీప్ లో తీసుకెళ్లారు. పాకిస్తాన్ లో ఓపెన్ జీప్ లో తిప్పబడే భారత దేశ తదుపరి రాజకీయ నేత మీరు అవుతారా సిద్ధరామయ్య అవుతారా? అని ప్రశ్నించారు బీజేపీ చీఫ్

**ఏం మాట్లాడుతున్నారో తెలుస్తుందా?**

ఒక సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి ఏం మాట్లాడుతున్నారో తెలుస్తుందా అంటూ కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప విమర్శించారు. ' మనదేశం అంతా ఒక్కటిగా ఉండాల్సిన సమయంలో ఈ తరహ మాటాలేమిటి.. అసలు వాస్తవ పరిస్థితులు ఏమిటో అర్థం చేసుకోవాలి. మీకు సీఎంగా ఇచ్చే ఫేర్ వెల్ పార్టీ కాదు ఇది. మీ వ్యాఖ్యలు కచ్చితంగా అభ్యంతరకరమే. మీరు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి' అని డిమాండ్ చేశారు యడ్యూరప్ప.

## భారతీయుడి రక్తం మరిగిపోతుంది..



**ఢిల్లీ:** జమ్ముకశ్మీర్‌లో పహల్గాం దాడి ఘటన తర్వాత ప్రతీ భారతీయుడి రక్తం మరిగిపోతుందన్నారు ప్రధాని నరేంద్ర మోదీ. ఈ దాడి సూత్రధారులకు కఠినమైన.. వారు ఊహించని శిక్ష పడుతుందని హెచ్చరించారు. అలాగే, కశ్మీర్‌లో జరుగుతున్న అభివృద్ధిని చూడలేకనే ఉగ్రవాద సూత్రదారులు దాడులు చేశారని మోదీ ఆరోపించారు. ప్రధాని మోదీ ఈరోజు మన్ కీ బాత్‌లో మాట్లాడుతూ..'కశ్మీర్‌ను నాశనం చేసేందుకే ఉగ్రవాదుల దాడి జరిగింది. కశ్మీర్‌లో అభివృద్ధి వేగం పెరిగింది, టూరిస్టులు సంఖ్య పెరిగి ఆదాయం వృద్ధి చెందింది. దీన్ని ఓర్వలేక దాడులు చేస్తున్నారు. ఈ దాడి ఘటన తర్వాత ప్రతీ భారతీయుడి రక్తం మరిగిపోతుంది. ప్రపంచం భారతదేశం పక్షాన నిలుస్తోంది. ప్రపంచం మొత్తం 140 కోట్ల భారతీయులతో కలిసి, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మా పోరాటానికి మద్దతుగా ఉంది. బాధిత కుటుంబాలకు న్యాయం జరుగుతుందని హామీ ఇస్తున్నాను. ఈ దాడి సూత్రధారులకు కఠినమైన, వారు ఊహించని శిక్ష పడుతుంది. భారత్‌లోని ప్రజల ఆగ్రహం ప్రపంచం మొత్తంలో ప్రతిఫలిస్తోంది. ప్రపంచ నాయకులు ఫోన్ చేసి, లేఖలు రాసి, సందేశాలు పంపి తమ సంతాపం వ్యక్తం చేశారు. ఉగ్రదాడిని గట్టిగా ఖండించారు. మనం సంకల్పాన్ని బలపర్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు మన సంకల్పాన్ని బలోపేతం చేయాలి. దేశం ఇప్పుడు ఏకతాటిపై మాట్లాడుతోంది. ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో ఏకతా శక్తి అవసరం. ఉగ్రవాదానికి ప్రోత్సాహం ఇస్తున్న శక్తులు కశ్మీర్‌ను మళ్లీ నాశనం చేయాలనుకుంటున్నాయి. దేశం ఐకమత్యమే మన విజయానికి ఆధారం. పహల్గాంలో జరిగిన దాడి ఉగ్రవాదుల మూర?త్వాన్ని, నిస్సహాయతను చూపిస్తుంది. 22 ఏప్రిల్ పహల్గాం ఉగ్రదాడి ప్రతీ భారతీయుడి మనసును కలచివేసింది. ప్రతీ రాష్ట్రం, ప్రతీ భాషకు చెందిన వారు బాధిత కుటుంబాల కష్టాన్ని తలచుకుంటున్నారు. ప్రతీ భారతీయుడి గుండె ఉగ్ర దాడి దృశ్యాలను చూసి రగులుతోంది అంటూ చెప్పుకొచ్చారు.

# తెలంగాణకు విలన్ నంబర్-1 కాంగ్రెస్సే



**హనుమకొండ:** కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో ఫెయిల్ అయ్యిందని.. ఏడాదిన్నర పాలనలో ఏం చేశారంటూ బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు నిలదీశారు. సంచులు నింపుడు.. మోయడంలోనే కాంగ్రెస్ పాస్ అయ్యిందంటూ మండిపడ్డారు. వరంగల్ శివారులోని ఎల్కతుర్తిలో 'రజతోత్సవ సభ'పేరిట నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ఒక్కడిగా బయల్దేరి తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టానని.. 25 ఏళ్లనాడు గులాబీ జెండా ఎగరేశాం.. ఉద్యమంతో తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నాం.. అందరూ అశ్చరపోయేలా పదేళ్లపాటు తెలంగాణను పాలించామని కేసీఆర్ అన్నారు.

తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ విలన్ నంబర్ 1 అని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. 1956లో బలవంతంగా ఆంధ్రతో కలిపింది జవహర్‌లాల్ నెహ్రూ అయితే, 1969లో తెలంగాణ ఉద్యమం వస్తే.. మళ్లీ కాంగ్రెస్ పార్టీ నిరంకుశంగా అణచివేసిందని విమర్శించారు. అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడైనా తెలంగాణకు మొదటి విలన్ కాంగ్రెస్ పార్టీయేనని వ్యాఖ్యానించారు. భారాస రజతోత్సవ వేడుకల సందర్భంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొన్నారు. తొలుత జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా నిమిషం పాటు మౌనం పాటించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ... వలసవాదుల విషకౌగిలిలో నలిగిపోతున్న నా భూమికి విముక్తి కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేక తెలంగాణ సాధన కోసం ఒక్కడినే బయల్దేరానని అన్నారు. ఆ సమయంలో కొందరు వెటకారం చేశారని, అన్నింటినీ అధిగమించి పోరాడి తెలంగాణను సాధించానని చెప్పారు. ప్రజలు దీవిస్తే పదేళ్లపాటు ధగధగలాడే తెలంగాణను తయారు చేసుకున్నామన్నారు. "1969లో మూగబోయిన తెలంగాణ ఉద్యమానికి మళ్లీ జీవం పోశాను. కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసమైన జలదృశ్యం వేదికగా తెరాస ఆవిర్భావం జరిగింది. ఉద్యమ జెండాను దించితే నన్ను రాళ్లతో కొట్టి చంపమని ఆనాడు చెప్పాను. 60 ఏళ్ల సమైక్య పాలనలో తెలంగాణ ప్రజలు ఎన్ని బాధలు పడ్డారో నాకు తెలుసు. ఆనాడు కాంగ్రెస్, తెదేపాలో ఉన్న నేతలు పదవుల కోసం పెదాలు మూసుకొని కూర్చున్నారు. శాసనసభలో తెలంగాణ అనే పదమే ఉపయోగించవద్దని రూలింగ్ ఇచ్చారు. తెరాస ఏర్పాటు తర్వాత మలిదశ ఉద్యమం ఉద్ధృతమైంది. సాగరహారం, వంటావార్పు, సకలజనుల సమ్మె వంటి కార్యక్రమాలతో ఉద్యమాన్ని ఉద్ధృతం చేశాం.

సాధించుకున్న తెలంగాణలో ప్రజలు దీవించి పదేళ్లపాటు అవకాశమిస్తే.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాం. ప్రాజెక్టులు నిర్మించి సాగుభూమిని గణనీయంగా పెంచాం. మూడేళ్లలోనే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించాం. అద్భుతమైన తెలంగాణను నిర్మించుకున్నాం. పంజాబ్‌ను తలదన్నేలా పంటలు పండే రాష్ట్రాన్ని నిర్మించుకున్నాం. షేర్‌షా కాలం నుంచి స్వాతంత్ర్యం వచ్చే వరకు రైతుల నుంచి ఎన్నో పన్నులు వసూలు చేశారు. వారి నుంచి పన్నులు వసూలు చేసిన వారే తప్ప.. వారికి మేలు చేసిన వాళ్లు లేరు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే పట్టించుకున్న నాథుడు లేడు.

**ఎన్నోన్నో పథకాలు అమలు చేశాం**

రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు రైతుబంధు పథకం తీసుకొచ్చాను. రైతుబీమా అమలు చేసి రైతు కుటుంబాలను ఆదుకున్నాం. భారాస హయాంలో రైతుబంధు పథకం నిరాటంకంగా అమలైంది. వానాకాలం, యాసంగి పంటలకు సకాలంలో రైతుబంధు జమచేశాం. ఎన్నికల అజెండాలో చెప్పని ఎన్నో పథకాలను అమలు చేశాం. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కల్యాణలక్ష్మి, చేపల పెంపకం వంటివి అమలు చేశాం. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించి ఉద్యోగ అవకాశాలు పెరిగేలా చేశాం. రాష్ట్రంలో 3 మాత్రమే ఉన్న వైద్య కళాశాలల సంఖ్యను 33కి పెంచాం.

**ఆశపడి.. కాంగ్రెస్‌ను నమ్మి ప్రజలు మోసపోయారు..**

"కల్యాణ లక్ష్మికి కేసీఆర్ లక్ష రూపాయలే ఇస్తున్నారు.. మేము వస్తే తులం బంగారం కూడా ఇస్తామన్నారు. పెన్షన్లు పెంచుతామన్నారు.. స్కూటీలు కొనిస్తామన్నారు.. జాబ్ కార్డులు ఇస్తామన్నారు.. ఇచ్చారా?. ఇప్పుడు ఆర్థిక మంత్రిగా ఉన్న ఆయన.. ఎన్ని హామీలైనా అమలు చేసి చూపిస్తామన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో ఉన్న దేవుళ్ల అందరిపైనా ఒట్లు వేశారు. మహిళలే ఆర్టీసీలో ఉచిత ప్రయాణం వద్దని అంటున్నారు. ఆశపడి.. కాంగ్రెస్‌ను నమ్మి ప్రజలు మోసపోయారు. మమ్మల్ని ఎవరూ నమ్మడం లేదు.. అప్పు పుట్టడం లేదని.. ఇప్పుడు కాంగ్రెస్ వాళ్లు అంటున్నారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితిని దెబ్బతీశారు.. పరిపాలన చేయడం రాక రాష్ట్రాన్ని ఆగమాగం చేశారు. తెలంగాణను నంబర్‌వన్ స్థానంలో నిలబెడితే.. ఇప్పుడు 14వ స్థానానికి తీసుకెళ్లిపోయారు. హైడ్రా పేరు చెప్పి పేదల ఇళ్లు కూలగొడుతున్నారు" అని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేవారు.

**ఇక నుంచి నేను కూడా ఊరుకోను..**

యూనివర్శిటీ భూములను ఎవరైనా అమ్ముతారా?. కేసీఆర్ కిట్స్‌ను ఎందుకు బంద్ చేశారు? ఎవరైనా వాటిని ఆపుతారా?. ఇవాళ హైదరాబాద్ యూనివర్శిటీ రేపు ఉస్మానియా యూనివర్శిటీ అమ్మేస్తారు. వైఎస్సార్ తెచ్చిన ఆరోగ్యశ్రీని కొనసాగించాలని చెప్పాను. ఆరోగ్యశ్రీ పథకం మంచిది.. కొనసాగించాలని నేను సీఎం అయ్యాక చెప్పాను. ఇప్పుడున్న సీఎం కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామంటున్నారు. ఇక నుంచి నేను కూడా ఊరుకోను. ఎక్కడ ఎవరు బీఆర్ఎస్ నేతలపై కేసులు పెట్టినా న్యాయస్థానాల్లో పోరాడదాం. కమీషన్లు అడుతున్నారని కాంట్రాక్టర్లు అంటున్నారు. ఈ సోది కబుర్లు వినడానికి నేను అసెంబ్లీకి రావాలా?" అని కేసీఆర్ వ్యాఖ్యానించారు.

**తెలంగాణకు ఏం బీమారి వచ్చింది?**

ఎన్నో అద్భుతాలు సాధించుకున్న తెలంగాణకు ఇవాళ ఏం బీమారి వచ్చింది. కాంగ్రెస్ నేతలు ఎన్నికల ముందు ఎన్నెన్నో చెప్పారు. దిల్లీ నుంచి వచ్చిన నకిలీ గాంధీలు ఎన్నో హామీలిచ్చారు. పింఛను రూ.2 వేలు ఉంటే కాంగ్రెసోళ్లు రూ.4 వేలు వేస్తామన్నారు. మేం రైతుబంధు రూ.10వేలు ఇస్తే.. రూ.15 వేలు ఇస్తామని కాంగ్రెస్ చెప్పింది. చదువుకునే విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామన్నారు. రూ.2 లక్షల రుణమాఫీని ఒక్క సంతకంతో రద్దు చేస్తామని చెప్పారు. కల్యాణలక్ష్మి పథకంలో రూ.లక్షతోపాటు తులం బంగారం ఇస్తామన్నారు. ఇప్పటికీ పింఛన్లు పెరగలేదు, రుణమాఫీ పూర్తి కాలేదు. ఎన్నో మాటలు చెప్పి ప్రజలను ఏమార్చారు.

ఉచిత బస్సులు పెట్టి మహిళలు జుట్లు పట్టుకొని కొట్టుకునే పరిస్థితి తెచ్చారు. ప్రతి చెడు విషయానికి కేసీఆర్ కారణమని చెబుతున్నారు. మమ్మల్ని ఎవరూ నమ్మడం లేదు.. అప్పు పుడతలేదని దివాలా మాటలు మాట్లాడుతున్నారు. హామీల గురించి అడిగితే.. సంక్రాంతి, మార్చి అంటూ గడువులు చెబుతున్నారు. నా కళ్లముందే తెలంగాణ ఇలా అయిపోతుంటే దుఃఖం వస్తోంది. మళ్లీ కరెంట్ కోతలు, మోటార్లు కాలిపోయే రోజులు వచ్చాయి. కేసీఆర్ మంచిగా ఇచ్చిన కరెంట్‌కు ఇవాళ ఏమయిందని అడుగుతున్నాం. భూముల ధరలు ఎందుకు తగ్గాయి? నీళ్లు ఎక్కడికి పోయాయి? వడ్లు కొనే దిక్కులేదు.. కల్లాల్లో రైతులు ఏడుస్తున్నారు. 2014కు ముందున్న పరిస్థితులు మళ్లీ వచ్చాయి" అని భారాస అధినేత కేసీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

**ఇకపై బయటకు వస్తా..**
**ప్రజలన తరపున పోరాడతా**

" పాలన చేతకాక రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించారు. 80-90శాతం పూర్తయిన ప్రాజెక్టులను పూర్తి చేయకుండా పక్కన పెట్టారు. పేద మహిళల కోసం తీసుకువచ్చిన కేసీఆర్ కిట్ పథకం కూడా బంద్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కొన్నాళ్లు సమయం ఇవ్వాలని ఇన్నాళ్లు బయటకు రాలేదు. ఇప్పటి నుంచి బయటకి వస్తా.. అందరి తరపున పోరాడతా. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి తెలివితో పని చేయాలి. ఎక్కడ పోగొట్టుకున్నామో మళ్లీ అక్కడే సాధించాలి. మాట్లాడితే భారాసపై నిందలు వేస్తున్నారు. భూములు అమ్మొచ్చు.. అభివృద్ధి చేయొచ్చు కానీ, ఏది అమ్మాలో విచక్షణ ఉండాలి. ఎక్కడైనా యూనివర్సిటీ భూములు అమ్ముతారా?" అని కేసీఆర్ ప్రశ్నించారు.


**రాజీవ్ ఆరోగ్యశ్రీని కొనసాగించా**

"ఎవరు తెచ్చినా.. బాగున్న పథకాన్ని కొనసాగించాలని నేను ఆనాడే చెప్పాను. వైఎస్ఆర్ తీసుకొచ్చిన ఆరోగ్యశ్రీ పథకాన్ని నేను రద్దు చేయలేదు. పేరు మార్చకుండా ఆ పథకాన్ని కొనసాగించాను. ప్రభుత్వాన్ని సామాజిక మాధ్యమాల్లో ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వారిపై పోలీసులు కేసులు పెడుతున్నారు. పోలీసులకు చెబుతున్నా.. డైరీల్లో రాసుకోండి.. మళ్లీ వచ్చేది భారాస ప్రభుత్వమే. భారాస ప్రభుత్వాన్ని ఆపడం ఎవరి తరమూ కాదు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా..భారాస ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరు. కార్యకర్తలకు భారాస లీగల్‌సెల్ అండగా ఉంటుంది. ఈ ప్రభుత్వం అన్ని విషయాల్లో విఫలమైంది. 20-30శాతం కమీషన్లు తీసుకుంటూ సంచులు మోస్తోంది. అసెంబ్లీకి రావాలని నాకు సవాల్ విసురుతున్నారు. పిల్లలు అడిగితేనే చెప్పే దిక్కులేదు.. నేను కావాలా? కమీషన్ల గురించి అసెంబ్లీలో హరీశ్‌రావు ప్రశ్నిస్తే.. భుజాలు తడుముకుంటున్నారు.

**ఆపరేషన్ కగార్ ఆపేయాలి**

భాజపా వైఖరి అంతా భభ్రమానం..భజగోవిందం. శుష్క ప్రియాలు.. శూన్య హస్తాలు. ఆపరేషన్ కగార్ అనే పేరుతో ఛత్తీస్‌గఢ్‌లో గిరిజనులు, యువతను ఊచకోత కోస్తున్నారు. చర్చలకు పిలవాలని నక్సలైట్లు కోరుతున్నారు. వాళ్ల విజ్ఞప్తి మేరకు నక్సలైట్లను చర్చలకు పిలవాలి. బలగాలు ఉన్నాయని అందర్నీ చంపుతూ వెళ్తే.. ప్రజాస్వామ్యం అనిపించుకోదు. ఆపరేషన్ కగార్ తక్షణమే నిలిపివేయండి. ఆపరేషన్ కగార్ ఆపాలని తీర్మానం చేసి దిల్లీకి పంపుదాం" అని కేసీఆర్ అన్నారు.

# పాతికేళ్లుగా కేసీఆర్ వెంటే ఉన్నా..



**హైదరాబాద్:** తెలంగాణలో అభివృద్ధిని పరుగులు పెట్టించి, పేద ప్రజలకు సంక్షేమాన్ని పంచిన కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని, మరోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని టీఆర్ఎస్ (బీఆర్ఎస్) వ్యవస్థాపక సభ్యుడు, మాజీ డిప్యూటీ సీఎం మహమూద్ అలీ జోస్యం చెప్పారు. బీఆర్ఎస్‌పార్టీ పాతికేళ్ల పండుగ సందర్భంగా శనివారం ఆయన 'సాక్షి'తో తన ఉద్యమ అనుభవాలను పంచుకున్నారు. ప్రజలు ఒక్కసారి చేసే పొరపాటుతో కాంగ్రెస్‌ను ఐదేళ్లు భరించాల్సిన పరిస్థితి నెలకొం ది. దీంతో తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ కావాలని కోరుకుంటున్నారు. తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీక కేసిఆర్ అని, బీఆర్ఎస్ రజతోత్సవ సభ ద్వారా మరోసారి రుజువు కానుంది. రెండున్నర దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో పదవుల కంటే తెలంగాణ రాష్ట్ర సాధన కల సంతృప్తి ఇచ్చింది. హైదరాబాద్ పాతబస్తీ నుంచి పాతికేళ్లుగా కేసీఆర్ వెన్నంటే నడుస్తున్నా, టీఆర్ఎస్ పార్టీ అవిర్భావం కంటే ముందు పత్రికలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమం రాబోతున్నట్లు చదివి వెంటనే ఆయన ఇంటికి వెళ్లి కలిశా.. హైదరాబాదీ ముస్లిం - తెలంగాణ ఉద్యమంలో ఎలా కలిసివస్తావని పలువురు ప్రశ్నించారు. అప్పుడు నేను విద్యార్థి దశలోనే 1969 తెలంగాణ ఉద్యమ్యంలో కీలక పాత్ర పోషించా. ఆ తర్వాత ఉద్యమం చల్లారడం కుటుంబ వ్యాపారంలో నిమగ్నమయ్యా. తెలంగాణ వస్తే ఆంధ్ర పాలకుల పెత్తనం పోయి మా నీళ్లు. మా విద్యుత్, మా ఉద్యోగాలు మాకు వర్తిస్తాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశా. అప్పుడు నన్ను పై ఫ్లోర్‌కు తీసుకేళ్లి నా పేరు అడిగి మహమూద్ భాయి.. మాతో జత కలవండి ...కోట్లాది తెలంగాణ సాధిద్దామని చెప్పి భరోసా ఇచ్ఛారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు అదే పిలుపు.. ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఒక తండ్రిగా కేసీఆర్‌ను గౌరవిస్తూ వ్యూహాలకు అనుగుణంగా పనిచేస్తూ వస్తున్నా. పార్టీ ఆవిర్భావం నుంచి తన నివాసంలోని అఫీస్‌లో కేసీఆర్‌కు ప్రత్యేక చాంబర్, కుర్చీ ఉందని గుర్తు చేశారు. టీఆర్ఎస్ పార్టీలో జీవిత కాలం రెండో సభ్యత్వం నాదే.. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తుంటే తన తల్లి, సతీమణి మినహా బంధువులు, మిత్రులు, తోటి వ్యాపారులందరూ ఉద్యమం పేరుతో తూటాలు, లాఠీ దెబ్బలు ఎందుకు తింటావు... ప్రశాంతంగా వ్యాపారం చేసుకోమని ఉచిత సలహా ఇచ్చారు. కానీ, తెలంగాణ సాధన కల లక్ష్యంతో ముందుకు సాగితే.. ప్రత్యేక రాష్ట్ర సాకారంతో పాటు ఊహించని విధంగా డిప్యూటీ సీఎం,హోం మంత్రి లాంటి కీలక పదవులు నిర్వహించే భాగ్యం కలిగింది. తెలంగాణ ఉద్యమం నుంచి ఇప్పటి వరకు కేసీఆర్ ఎక్కడికి బయలుదేరినా.. ఆయన చేతికి ఇమామ్%-%ఎ%-%జామీన్ కడుతున్నా.

ఒక సారి హైదరాబాద్ నుంచి ఢిల్లీకి 1000 కార్ల ర్యాలీ బయలు దేరినప్పుడు తాను జ్వరంతో ఇమామ్%-%ఏ జామిన్ కట్టడం మర్చిపోగా.. మహమూద్ భాయి దట్టీ తేలేదా అని అడిగి చాంద్రాయణ గుట్ట వద్ద అరగంట సేపు ర్యాలీ నిలిపి వేశారు .దట్టి తీసుకొచ్చి కట్టి తర్వాత ర్యాలీ ముందుకు సాగిందని గుర్తు చేసుకున్నారు.

## ఈఎన్‌సీ హరి రామ్‌కు 14 రోజుల రిమాండ్..

-మొదటిపేజీ తరువాయి

ఏక కాలంలో 14 ప్రదేశాల్లో సోదాలు నిర్వహించారు. గజ్వేల్‌లో భారీగా అక్రమాస్తులను అధికారులు గుర్తించారు. మార్కుర్‌లో 28 ఎకరాల భూమి, కొండాపూర్ షేక్స్‌పేట్, శ్రీనగర్, మాదాపూర్ ప్రాంతాల్లో ఖరీదైన ఫ్లాట్లను ఏసీబీ అధికారులు గుర్తించారు. పటాన్ చెరువులో 20 గుంటల భూమి, ఆరెకరాల మామిడి తోట, ఫామ్ హౌస్‌ను గుర్తించారు. కాగా కాళేశ్వరం ప్రాజెక్టు ఈఎన్‌సీ(ఇంజనీర్ ఇన్ చీఫ్) భూక్యా హరిరామ్ ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో శనివారం అరెస్టు అయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల మార్పు వ్యవహారంలో భారీ స్థాయిలో అవినీతి జరిగిందని, ఇందులో హరిరామ్ కీలకపాత్ర షోషించారనే ఆరోపణలు చాలాకాలంగా ఉన్నాయి. మరోపక్క, కాళేశ్వరం ప్రాజెక్టుపై జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ(ఎన్‌డీఎసఏ) నివేదిక ఇటీవల వెలువడింది. ఈ నేపథ్యంలో హరిరామ్ ఇల్లు, జలసౌధ కార్యాలలయం, హరిరామ్ బంధువులు, స్నేహితులకు సంబంధించిన ఇళ్లు సహా 14 ప్రాంతాల్లో ఏసీబీ బృందాలు శనివారం ఉదయం నుంచి తనిఖీలు నిర్వహించాయి. ఈ సోదాల్లో ఏసీబీ అధికారులు కళ్లుచెదిరే ఆస్తులను గుర్తించారు. ఏసీబీ ప్రకటన ప్రకారం.. హరిరామ్‌కు మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ ఉన్న మర్కూక్ మండలంలోనే 28 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. అలాగే, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో వాణిజ్య స్థలం ఉంది. అంతేకాక, హైదరాబాద్‌లోని షేక్‌పేట్, కొండాపూర్‌లో విల్లాలు, మాదాపూర్, శ్రీనగర్‌కాలనీ, నార్సింగ్‌లో ఫ్లాట్లు ఉన్నాయి. పటాన్‌చెరులో 20 గుంటల భూమి, శ్రీనగర్ కాలనీలో రెండు ఇండిపెండెంట్ ఇళ్లు కూడా ఉన్నాయి. బొమ్మలరామారంలో ఆరు ఎకరాలలో ఫామ్‌హౌస్, మామిడి తోట, కొత్తగూడెంలో నిర్మాణంలో ఉన్న భవనం, కుత్బుల్లాపూర్, మిర్యాలగూడలో ఖాళీ స్థలాలు ఉన్నాయి. ఇక, బీఎండబ్ల్యూ సహా రెండు కార్లు, ఉన్నాయి. ఇవే కాక, బంగారు ఆభరణాలు, బ్యాంకు డిపాజిట్లను కూడా గుర్తించారు. ఆయా ఆస్తుల విలువ బహిరంగ మార్కెట్‌లో భారీగా ఉంటుందని పేర్కొంది. సోదాలు కొనసాగుతున్నాయని, హరిరామ్ ఆస్తుల చిట్టా మరింత పెరిగే అవకాశముందని ఏసీబీ పేర్కొంది. కాగా, హైదరాబాద్, షేక్‌పేటలోని ఆదిత్య టవర్స్‌లో హరిరామ్ నివసిస్తున్న ఇంట్లో సోదాలు చేసిన అధికారులు.. అక్కడి కంప్యూటర్లు, లాప్‌టాపలను పరిశీలించారు. పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. హరిరామ్ భార్య అనిత ఇరిగేషన్ విభాగంలో డిప్యూటీ ఈఎన్‌సీగా పనిచేస్తున్నారు. దీంతో ఏసీబీ అధికారులు ఆమెను కూడా ప్రశ్నించినట్టు తెలిసింది. ఇక, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలోని ఎదురుగడ్డ గ్రామం.. హరిరామ్ స్వగ్రామం. ఎదురగడ్డలోని హరిరామ్ నివాసంతోపాటు ఆయన బంధువుల ఇంట్లో ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలోని బృందం సోదాలు చేసింది. నిజానికి, ఏసీబీ దాడులు జరుగుతాయనే సమాచారం చాలా రోజుల నుంచే ఉండడంతో హరిరామ్ ఇప్పటికే జాగ్రత్తలు తీసుకున్నారని, చాలా ఆస్తులు బినామీల పేర్లతో పెట్టారని సమాచారం.

## నక్సలిజాన్ని మా ప్రభుత్వం శాంతిభద్రతల అంశంగా పరిగణించదు

-మొదటిపేజీ తరువాయి

దీనిపై సీఎం రేవంత్ వారితో మాట్లాడుతూ.. 'నక్సలిజాన్ని మా ప్రభుత్వం సామాజిక కోణంలో మాత్రమే చూస్తుంది తప్ప శాంతి భద్రతల అంశంగా పరిగణించదు. గతంలో నక్సలైట్ల తో చర్చలు జరిపిన అనుభవం సీనియర్ నేత జానారెడ్డికి ఉంది.ఈ అంశంపై సీనియర్ నేత జానారెడ్డి సలహాలు , సూచనలు తీసుకుంటాం. మంత్రులతో చర్చించి ఒక నిర్ణయాన్ని తీసుకుంటాం' అని తెలిపారు. కాగా, తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టల్లో మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా భద్రతా బలగాలు ఆపరేషన్ కొనసాగుతోంది. ఐదో రోజు కూంబింగ్‌లో భాగంగా మావోయిస్టులకు భారీ షాక్ తగిలింది. భద్రతా బలగాల ఆపరేషన్‌లో ఛత్తీస్‌గఢ్‌వైపు భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో 38 మంది మావోయిస్టులు మృతిచెందినట్టు తెలుస్తోంది.

గత కొంతకాలం నుంచి మావోయిస్టుల, కేంద్ర ప్రభుత్వం మధ్య శాంతి చర్చలు జరగాలనే డిమాండ్ వినిపిస్తోంది. దీనికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి మావోయిస్టులో శాంతి చర్చలు జరపాలని ఏఐటీయూసీ కోరుతోంది. కేంద్ర ప్రభుత్వం, మావోయిస్టులు శాంతి చర్చలు జరుపుకోవాలని భేషరతుగా ఎదురు కాల్పులు విరమించుకోవాలనేది శాంతి చర్చల కమిటీ నేతల విన్నపం. అయితే తాజాగా మావోయిస్టులు.. ఈ మేరకు లేఖ రాశారు. తమతో శాంతి చర్చలు జరపడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలన్నారు. అయితే ఈ లేఖ రాసిన మరుసటి రోజు భారీ సంఖ్యలో మావోయిస్టులు ఎదురుకాల్పుల్లో మృతి చెందారు.

## భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

-మొదటిపేజీ తరువాయి



తీవ్ర కసరత్తు చేసింది. సీనియారిటీ జాబితా ప్రకారం.. రామకృష్ణారావుతోపాటు ఆరుగురు అధికారులు రేసులో నిలిచారు. వారందరి పేర్లను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం సమర్థత, అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రామకృష్ణారావును సీఎస్‌గా నియమించాలని నిర్ణయించింది. ఈయన 2014 నుంచి ఆర్థికశాఖ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ఆర్థికపరమైన నిర్ణయాలు తీసుకోవడం, కేంద్ర నుంచి నిధులు రాబట్టడంలో కీలకంగా వ్యవహరించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, ఇతర అవసరాల దృష్ట్యా ఆయన్ని సీఎస్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**భారీగా ఐఏఎస్‌ల బదిలీలు**

మరోవైపు, రాష్ట్రంలో భారీగా ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

గుడ్ గవర్నెన్స్ వైస్ ఛైర్మన్ - శశాంక్ గోయల్
ఇండస్ట్రీ, ఇన్వెస్ట్‌మెంట్ సెల్ సీఈవో- జయేశ్ రంజన్
పరిశ్రమలు, వాణిజ్యం ప్రత్యేక ముఖ్యకార్యదర్శి- సంజయ్ కుమార్
ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రటరీ - స్మితా సబర్వాల్
కార్మికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ - దానకిశోర్
పట్టణాభివృద్ధి ముఖ్యకార్యదర్శి (హెచ్ఎండీఏ వెలుపల)- టీకే శ్రీదేవి
పట్టణాభివృద్ధి కార్యదర్శి (హెచ్ఎండీఏ పరిధి) - ఇలంబర్తి
జీహెచ్ఎంసీ కమిషనర్ - ఆర్వీ కర్ణన్
ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ - కె.శశాంక
జెన్‌కో సీఎండీ - ఎస్. హరీశ్
రాష్ట్రమానవ హక్కుల కమిషన్ సెక్రటరీ, సీఈవో - నిఖిల
ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ - సంగీతం సత్యనారాయణ
దేవాదాయశాఖ డైరెక్టర్, యాదగిరిగుట్ట ఈవో - ఎస్. వెంకటరావు
సెర్ప్ అదనపు సీఈవో - పి. కాత్యాయనీదేవి
ఇండస్ట్రీ, ఇన్వెస్టిమెంట్ సెల్ అదనపు సీఈవో - ఈవీ నర్సింహారెడ్డి
జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ - హేమంత్‌సహదేవ్ రావు
టీజీఎంఎస్ఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్ - ఫణీంద్రారెడ్డి
పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ జాయింట్ కమిషనర్ - కధిరవన్
హైదరాబాద్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) - విద్యాసాగర్
హెచ్ఎండీఏ సెక్రటరీ - ఉపేందర్ రెడ్డి

# నీతికథలతో పిల్లల్లో మనోవికాసం !



కథలు చెప్పడం అనాదిగా వస్తున్న సదాచారం. చిన్నతనంలో పిల్లలు అన్నం తినడానికి మారాం చేస్తే "అనగనగా ఒక రాజు" అంటూ నీతి కథలు చెప్పేవాళ్లు. అమ్మ, నాన్న, తాత, నాన్నమ్మ లేదా అమ్మమ్మలు కథలు చెబితే జోలపాట వలె వింటూ నిద్రలోకి జారుకునే వారు చంటి పిల్లలు. అమ్మమ్మ కథలు పిల్లల జీవితాలను మార్చుతాయని సామెత కూడా ఉన్నది. నేటి డిజిటల్ యుగంలో కథలు చెప్పే ఓపిక పెద్దలకు, కథలు వినే శ్రద్ధ పిల్లల్లో క్రమంగా తగ్గుతోంది. అన్ని వయస్సుల వారికి కథలు వినడం చాలా ఇష్టంగా ఉండేది. ముఖ్యంగా పిల్లలు నీతి కథలు, నాటి చందమామ కథలు, అలనాటి బాలమిత్ర కథలు వినడానికి ఆసక్తి చూపే వారు. నాటి ఉమ్మడి కుటుంబాల్లో తాతలు, అమ్మమ్మలు, నాన్నమ్మలు ఆయా కుటుంబాల్లోని పిల్లలు, యువతకు రామాయణ మహాభారత కథలను ఆసక్తికరంగా వివరించే వారు. ఆ కథలను జీర్ణించుకున్న పిల్లలు తమ మనో విస్తృతిని పెంచుకుంటూ సన్మార్గంలో నీతి నియమాల చట్రంలో గౌరవంగా జీవించే ప్రయత్నాలు చేసేవారని మనకు తెలుసు. తరతరాలుగా కథలు ఒకరి నుంచి మరొకరికి చెప్పబడుతూనే ఉన్నాయి, విలువల బోధనలు జరుగుతూనే ఉన్నాయి. ఇలా రాబోయే తరానికి జీవన విలువలను పరిచయం చేయడానికి కథలు చెప్పడం ఎంత ముఖ్యమో తెలపడానికి ప్రతి ఏట ఏప్రిల్ 27న "జాతీయ కథలు చెప్పే దినోత్సవం" లేదా "నేషనల్ టెల్ ఏ స్టోరీ"ని పాటించడం ఆనవాయితీగా మారింది. కథలు అనేక రకాలుగా ఉంటాయి. మనం ఒక పుస్తకం చదివి లేదా మన అనుభవం నుంచి తెలుసుకొని మరో తరానికి చెప్పడం పెద్దల బాధ్యత అని మరువరాదు. చిన్నతనంలో విన్న పిల్లలు కథలు చెరగని ముద్రలు వేస్తూ జీవితాంతం వారికి మార్గనిర్దేశనం చేస్తాయి. మన బంధువుల్లో లేదా మిత్రుల కుటుంబాలకు చెందిన పిల్లలు, యువతతో నీతి కథలు పంచుకోవడం ఒక సదాచారమే కాదు అది వారి జీవితంలో ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. కథలు చెప్పడం వల్ల చెప్పిన వారికి, విన్న వారికి మధ్య సత్సంబంధాలు నెలకొంటాయి. అమెరికాలో ప్రారంభమైన "జాతీయ కథలు చెప్పే దినం" సందర్భంగా ప్రజలు కథలు ఇతరులకు పంచుకోవడం వల్ల భావోద్వేగాల నియంత్రణ కమ్యూనికేషన్, క్రియేటివిటీ, అవగాహన, ఆత్మవిశ్వాసం, మనో విస్తృతి, ఒకరినొకరు కనెక్ట్ కావడం, సామాజిక వాతావరణం సృష్టించడం, ఆలోచనాశక్తి పెరగడం, విమర్శనాత్మక ఆలోచనలు ప్రోత్సహించబడడం, భాషపై పట్టు, ప్రేరణ, కొత్త పరిచయాలు, సృజనాత్మక, వినడమనే సుగుణం, సంస్కృతీ వారసత్వాల వితరణ, వాక్కు, కొత్త ఆలోచనలు పురుడు పోసుకోవడం, దయ/సహానుభూతి, ఆశావహ దృక్పథం, ప్రపంచాన్ని చూసే దృక్కోణం, ఇతర నైపుణ్యాలు లాంటివి పెరుగుతాయి. కథలు చెప్పడంలో మౌఖిక, డిజిటల్, దృశ్య, వ్రాతపూర్వక రూపాలు ఉన్నాయి. సినిమాలు, పుస్తకాలు, కవితలు, పాటలు, పెయింటింగ్‌లు కూడా కథలు చెప్పే రూపాల్లోకి వస్తాయి. మౌఖిక కథలు చెప్పడం అంటే పురాణ పద్యాలు, శ్లోకాలు, ప్రాసలు, పాటలు లాంటి రూపాలు ఉండవచ్చు. కథలు చెప్పడం పట్ల మక్కువ ఉంటే అనేక కెరీర్ అవకాశాలు (స్క్రీన్ రైటర్, సృజనాత్మక రచయిత, సినీ దర్శకులు, వీడియో గేమ్ రచయితలు, కంటెంట్ స్ట్రాటజిస్టులు, పాడ్‌కాస్ట్ నిర్మాతలు, స్టోరీబోర్డ్ కళాకారులు, యానిమేటర్స్ లాంటి) కూడా ఉంటాయి. ఒకప్పుడు మనుషులు మాత్రమే చెప్పే కథలను నేడు ఏఐ విప్లవంతో ఆసక్తికరంగా, ఆకర్షణీయంగా చెప్పడం చూస్తున్నాం. సాంకేతికత, సృజనాత్మకత కలయికతో ఏఐ తన పరిధిని విస్తరిస్తోంది. ఇది మరింత గొప్ప, వైవిధ్యమైన కథనాలకు దారి తీస్తున్నది. తల్లితండ్రులు, పెద్దలు తమ డిజిటల్ ప్రపంచపు నీలి తెరల్లోంచి కొంత సమయం తీసుకొని తమ పిల్లలకు కథలు చెప్పడానికి వెచ్చించాలి. పిల్లల్లో వినే కళను కూడా పెంచండి. నేటి పెద్దలు కొంత వరకు తమ పిల్లలకు కథలు చెప్పడం నేర్చుకోవాలి. కథలను వింటూ ఎదిగిన పిల్లల వ్యక్తిత్వం ఇతర పిల్లల కన్న విలక్షణంగా ఉంటుందని గమనించాలి.

# కార్పొరేట్ సంస్థలకు కళ్లెం



ప్రభుత్వాల హవా తగ్గి కార్పొరేట్లు, గుప్పెడుమంది వ్యక్తులు రాజ్యాన్ని శాసించే స్థితి ప్రపంచమంతటా వచ్చి చాన్నాళ్లవుతోంది. ఇలాంటి స్థితిలో డిజిటల్ మార్కెటింగ్ చట్టం (డీఎంఏ) ఉల్లంఘనలకు పాల్పడినందుకు అమెరికన్ బడా టెక్ సంస్థలు యాపిల్, మెటా (ఫేస్‌బుక్)లకు భారీయెత్తున జరిమానా విధించి యూరోపియన్ యూనియన్ (ఈయూ) కొంత సాహసాన్ని ప్రదర్శించిందనే చెప్పాలి. యాపిల్ సంస్థకు 57 కోట్ల డాలర్లు (రూ. 4,868 కోట్లుపైగా), మెటా సంస్థకు దాదాపు 23 కోట్ల డాలర్లు (రూ. 1,965 కోట్లు) ఈయూ పెనాల్టీ విధించింది. వచ్చే జూన్ చివరికల్లా యాపిల్ ఈయూ నిబంధనలకు భిన్నంగావున్న తన యాప్ స్టోర్ నిబంధనల్లో సవరణలు చేయకపోతే రోజువారీ జరిమానాలు మొదలవుతాయి. మెటా సంస్థ నిరుడు ఈయూ నోటీసు అందుకున్నాక దారికొచ్చి యాప్ స్టోర్‌లో మార్పులు తెచ్చింది. అందువల్ల పాత తప్పులకు మాత్రమే జరిమానా పడింది. ఈయూ తమపై కక్షసాధింపు ధోరణిలో వ్యవహరిస్తున్నదని ఆ రెండు సంస్థలూ ఆరోపిస్తున్నాయి. నిజానికి ఈ రెండు సంస్థలకు విధించిన జరిమానాలూ చాలా తక్కువన్న అభిప్రాయం యూరప్ ప్రజల్లోవుంది. మ్యూజిక్ స్ట్రీమింగ్‌లో నిబంధనల ఉల్లంఘన జరిగిందంటూ నిరుడు యాపిల్ సంస్థకు 205 కోట్ల డాలర్ల (రూ. 17,500 కోట్లపైమాటే), మెటా సంస్థకు 90 కోట్ల డాలర్ల (రూ. 7,685 కోట్లకుపైగా) జరిమానాలు విధిస్తున్నట్టు ఈయూ ప్రకటించింది. ఏడాదిగా ఆ సంస్థల వివరణను పరిశీలించే పేరిట తాత్సారం చేసి చివరకు తుది తీర్పు ప్రకటించింది. ఆ సంస్థలు మాత్రం ఇది కూడా అన్యాయమేనన్నట్టు భూమ్యాకాశాలు ఏకం చేస్తున్నాయి. వర్తమాన పరిస్థితుల్లో ఈయూ ఈ స్థాయి జరిమానాలు విధించటం ఒకరకంగా సాహసమనే చెప్పాలి. ఎందుకంటే అమెరికా అధ్యక్ష పీఠాన్ని ట్రంప్ అధిష్ఠించాక లెక్కలు మారిపోయాయి. సర్వరోగ నివారిణిగా ఆయన అధిక సుంకాల మోతమోగిస్తానంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ప్రత్యేకించి అమెరికన్ టెక్ కంపెనీల జోలికి ఎవరొచ్చినా తాట తీస్తామంటున్నారు. మొన్న ఫిబ్రవరిలో ప్యారిస్‌లో జరిగిన కృత్రిమ మేధ సదస్సు సందర్భంగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఈయూపై బాహాటంగానే అక్కసు వెళ్లగక్కారు. ఏఐ ప్రగతిని అడ్డుకునేలా యూరప్ వ్యవహ రిస్తున్నదని, అమెరికా బడా సంస్థలను అతిగా నియంత్రించే పోకడలు మానుకోవాలని హెచ్చరించారు. ఆయన ప్రత్యేకించి డీఎంఏ, డిజిటల్ సర్వీసెస్ చట్టం (డీఎస్ఏ)లను ప్రస్తావించారు కూడా. జనరల్ డేటా ప్రొటెక్షన్ రెగ్యులేషన్ (జీడీపీఆర్) సైతం తమకు సమ్మతం కాదని తెలిపారు. యూరప్ దేశాల్లో నిబంధనలు తమ వ్యాపార విస్తరణకూ, లాభార్జనకూ ఆటంకం కలిగిస్తున్నాయని ప్రభుత్వానికి ఫిర్యాదులందుతున్నట్టు వాన్స్ వివరించారు. ఈ పోకడల్ని సహించబోమన్నారు. ఇదంతా గుర్తుంచుకుంటే ఈయూ తాజా నిర్ణయంలోని ఆంతర్యమేమిటో బోధపడుతుంది. కాకి పిల్ల కాకికి ముద్దన్నట్టు ఏటా కోట్లాది డాలర్లు పన్నుల రూపంలో చెల్లిస్తున్న తమ బడా సంస్థలంటే అమెరికాకు అభిమానంవుండొచ్చు. కానీ ఆ సంస్థలు రకరకాల నిబంధనల పేరిట సాధారణ వినియోగదారుల్ని పీల్చి పిప్పి చేస్తున్నా, దివాలా తీయిస్తున్నా వేరే దేశాల వారెవరూ మాట్లాడకూడదని ట్రంప్, వాన్స్ భావించటం తెంపరితనం తప్ప మరోటి కాదు. యాపిల్ యాప్ స్టోర్‌లో లభించే మ్యూజిక్ యాప్ తదితరాలపై అధికంగా వసూలు చేస్తున్నారని భావించే వినియోగదారులు నేరుగా తమ వద్ద కొనుగోలు చేయొచ్చని చెప్పే డెవలపర్ల సందేశం కనబడకుండా, ఆ యాప్‌కు నేరుగా తీసుకెళ్లే లింక్‌లు పనిచేయకుండా యాపిల్ నిరోధిస్తున్నది. ఇక మెటా అయితే తన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో లభ్యమయ్యే యాప్‌లు కావాలంటే వినియోగదారుల వ్యక్తిగత డేటా ఉపయోగించుకోవటానికి అనుమతించాలని షరతు విధిస్తోంది. అంగీకరించనివారికి ఆ యాప్‌లలో వాణిజ్య ప్రకటనలు కనబడేలా చేస్తోంది. అవి వద్దనుకుంటే నెలవారీ ఫీజు చెల్లించాలని డిమాండ్ చేస్తోంది. సాంకేతికతలు ఎంతగానో విస్తరించిన ఈ తరుణంలో బడా కార్పొరేట్ సంస్థలు వాటిపై ఆధారపడక తప్పని స్థితి జనాలకు కల్పించి చెల్లిస్తారా... చస్తారా అన్నట్టు పీక్కుతింటున్నాయి. ఈ స్థితిలో కీలెరిగి వాతపెట్టిన చందాన డీఎంఏ రంగప్రవేశం చేసింది. టెక్ కంపెనీలు ఉల్లంఘనలకు పాల్పడితే ఆ సంస్థల ప్రపంచ టర్నోవర్‌లో 10 శాతం, పదే పదే ఆ తప్పులు చేస్తూ పోతే ప్రపంచ టర్నోవర్‌లో 20 శాతం మేర జరిమానాలు విధించాలని చట్టం నిర్దేశిస్తోంది. కార్పొరేట్ సంస్థలకు వాతలుపెట్టి అనవసరంగా ట్రంప్ ఆగ్రహాన్ని చవిచూడటమెందుకని ఈయూ జంకుతున్న వైనం తాజా నిర్ణయంలో స్పష్టంగా కనబడుతోంది. వాటిపై చర్య తీసుకుంటున్నామన్న అభిప్రాయం యూరప్ ప్రజల్లో కలగాలి... అదే సమయంలో ట్రంప్ చేత చీవాట్లు తినకుండా, ఆయనగారిని మరీ నొప్పించకుండా గండాన్ని గట్టెక్కాలి అని ఈయూ భావిస్తోంది. అయితే మనకన్నా ఈయూ ఎంతో నయం. గుత్తాధిపత్య వ్యాపార ధోరణులను అరికట్టడానికున్న కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కఠినంగా ఉండలేకపోతున్నది. గూగుల్ సంస్థ పోకడలను అరికట్టడంలో ఎంతో కొంత విజయం సాధించినా అది చాలినంతగా లేదు. వినియోగదారులూ, స్థానిక పరిశ్రమలూ నిలువుదోపిడీకి గురికాకుండా... టెక్ సంస్థలైనా, మరే ఇతర సంస్థలైనా ఇష్టారాజ్యంగా వ్యవహరించకుండా ప్రభుత్వాలు పనిచేయాలి. అందుకు కావలసిన చట్టాలు తీసుకురావాలి. అనారోగ్యకర వ్యాపార పోకడలపై కఠినచర్యలుండాలి. బడా కార్పొరేట్ సంస్థలు తమ లాభాలను అపారంగా పెంచుకోవటం, అవి ప్రభుత్వాల్ని శాసించే స్థితికి ఎదగటం ప్రజాస్వామ్యానికి ముప్పు కలిగిస్తుంది. అందుకే ఈయూ చర్యల్ని స్వాగతించాలి.

## పహెల్గామ్ మృతులకు కొవ్వొత్తులతో నివాళి..




**బెల్లంపల్లి,ఏప్రిల్ 27(సూర్యరేఖ)** పహేల్గాం ఉగ్ర దాడిలో మృతి చెందిన వారికి కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. బెల్లంపల్లి నెంబర్ టు ఏఎంసీ ఏరియా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ... అమాయకులైన టూరిస్టులపై ఉగ్రవాదులు కాల్పులు జరపడం అమానుషమని పేర్కొన్నారు. ఈ ర్యాలీలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మత్తమారి జగన్నాధ రావు,హనుమాండ్ల శ్రీను గుంజ శేఖర్, జాడి శేఖర్,చాపడి రాజనర్సు,రామగిరి శ్రీనివాస్, మాదరవేణి మల్లేష్,నత్తరి దేవయ్య,ఐలయ్య, రామచందర్, ఓ.రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరహితంగా కాంగ్రెస్ పథకాలు..
## బీఆర్ఎస్ వైపు చూస్తున్న జనాలు
## మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**భూత్పూర్ :** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేకతతో బీఆర్ఎస్ పార్టీకి ఆదరణ పెరుగుతుందని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం వరంగల్ ఎల్కతుర్తి లో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు భూత్పూర్ పట్టణ కేంద్రానికి ఉదయం ఎనిమిది గంటలకు చేరుకున్నారు. మాజీ ఎమ్మెల్యే భూత్పూర్ చౌరస్తాలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమ చేస్తున్న సంక్షేమ పథకాలు అర్ధరహితంగా ఉన్నాయని ఆరోపిస్తూ ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ సమయంలో 14 ఏళ్లు చేసిన పోరాటాన్ని, అధికారంలో పదేళ్లు ప్రభుత్వాన్ని నడిపిన వ్యవహారాన్ని, ఏడాదిన్నరగా ప్రతిపక్ష హోదాలో ప్రజల పక్షాన నిలబడిన తీరును ప్రజలు ప్రశంసిస్తున్నారని పేర్కొన్నారు. ఎల్కతుర్తి లో నిర్వహిస్తున్న సభకు ప్రజలు అనుకున్న దానికంటే రెండింతలుగా ముందుకు రావడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రజల్లో కేసీఆర్ సార్ చూడాలని, ఆయన స్పీచ్ ను వినాలని ఎంతోమంది ఆశతో ఈ సభకు తరలి వస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ అశోక్ రెడ్డి, మాజీ ఎంపీపీలు సత్తూర్ చంద్రశేఖర్ గౌడ్, రాచూరి చంద్రమౌళి, మాజీ సర్పంచులు సత్తూర్ నారాయణ గౌడ్, నర్సింలు గౌడ్, మనమోని సత్యనారాయణ, వెంకటయ్య, ఫసియోద్దీన్, బీఆర్ఎస్ మండల నాయకులు సాయిలు, వెంకట రాములు, నరసింహారెడ్డి, ఆల శ్రీకాంత్ రెడ్డి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి
## శాంతిని నెలకొల్పాలి : ప్రజా సంఘాలు

**నల్లగొండ :** ఛత్తీస్‌గఢ్ కర్రెగుట్టలో కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న మారణకాండను ఆపివేసి, శాంతిని నెలకొల్పాలని వామపక్ష పార్టీల నాయకులు, సామాజిక ప్రజా సంఘాల నేతలు కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర బలగాలను వెనక్కి తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వ మారణకాండకు వ్యతిరేకంగా స్థానిక నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.పర్వతాలు, సిపి(ఐ)ఎం పార్టీ ప్రతినిధి చిన్నపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. పనిగట్టుకొని హింసకు తెరలేపడం సరైంది కాదన్నారు. ఈ దేశంలోని అడవులలో నిక్షిప్తమై ఉన్న విలువైన ఖనిజ సంపదను ఆదాని, అంబానీలకు కట్టబెట్టడానికే కేంద్ర ప్రభుత్వం ఆదివాసులను అంతం చేయడానికి పూనుకున్నదని విమర్శించారు. అడవులను కాపాడుతున్న ఆదివాసీలను ఏరివేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి లేదన్నారు. దేశ సంపదను కాపాడుతున్న వారిపై కేంద్ర ప్రభుత్వం చర్యలు దుర్మార్గమన్నారు. సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇందూరి సాగర్, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు పందుల సైదులు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడగు నాగార్జున మాట్లాడుతూ మేధావులు, బుద్ధి జీవుల సూచన మేరకు సాయిధ పోరాటాన్ని ఎంచుకున్న మావోయిస్టు పార్టీ శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించింది. అయినా కూడా గత కొన్ని మాసాలుగా కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలను వెచ్చించి నరమేధాన్ని సృష్టిస్తుందని విమర్శించారు. ఆదివాసీల జీవించే హక్కును హననం చేసే అధికారం కేంద్రానికి లేదన్నారు. రాజ్యాంగానికి లోబడి తక్షణమే శాంతి చర్చలు ప్రారంభించాలని, ఆదివాసీ హక్కులను కాపాడే దిశగా కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ అధినేత అయిన రాహుల్ గాంధీ చేతిలో రాజ్యాంగం పట్టుకుంటే సరిపోదని ఆ రాజ్యాంగంలో ప్రస్తావించబడిన ఆదివాసీ హక్కులను కాపాడే దిశగా తమ గొంతును విప్పాలని డిమాండ్ చేశారు.

## రద్దయిన ప్లాంట్లకు దరఖాస్తులా?

'పీఎం కుసుమ్' పథకంపై సర్కారు నిర్లక్ష్యం ఫలితంగా 3 వేల మెగావాట్ల ప్లాంట్లు లాస్

హైదరాబాద్, ఏప్రిల్ 26 (నమస్తే తెలంగాణ): 'పీఎం కుసుమ్ పథకం కింద తెలంగాణకు 2024 జూన్‌లో 4 వేల మెగావాట్ల సోలార్ ప్లాంట్లను మంజూరు చేశాం. ఎలాంటి పురోగతి లేకపోవడంతో 6 నెలల తర్వాత దీంట్లో 3,000 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను రద్దుచేశాం. 2025 ఫిబ్రవరిలో ప్రభుత్వ స్థలాల్లో మహిళా సంఘాలకు సోలార్ ప్లాంట్ల ఏర్పాటునుకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర నుంచి ప్రతిపాదనలు వచ్చాయి. పీఎం కుసుమ్ పథకం ప్రత్యేకించి రైతుల కోసమే రూపొందించిన పథకం. నిబంధనల ప్రకారం ప్రభుత్వ స్థలాల్లో ప్లాంట్లు ఏర్పాటు చేయొద్దు. రైతుల స్థలాల్లోనే ఏర్పాటు చేయాలని తెలంగాణకు సూచిం చాం' అని కేంద్ర ఇంధనశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఇటీవల వ్యాఖ్యానించారు. కానీ రద్దయిన ప్లాంట్ల ఏర్పాటుకు సైతం తెలంగాణ రెడ్‌కో సంస్థ రైతుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించింది.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభ భారీగా తరలి వెళ్లిన శ్రేణులు





**బెల్లంపల్లి,ఏప్రిల్ 27 (సూర్యరేఖ)** వరంగల్లో జరగబోతున్న పార్టీ 25 సంవత్సరాల రథోత్సవ భారీ బహిరంగ సభ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సూచన మేరకు బెల్లంపల్లి మున్సిపాలిటీలోని 33 వార్డులలో బీఆర్ఎస్ జెండాను ఎగరవేశారు. బెల్లంపల్లి ప్రధాన కార్యదర్శి రేవల్లి విజయ్ అధ్యక్షతన వార్డులో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు ఏర్పడిన పార్టీ 25సం:రాలు పూర్తి చేసుకుంటున్నా సందర్భంగా 10ఏళ్ల పార్టీ పరిపాలనలో రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు కెసిఆర్ ముఖ్య మంత్రిగా అమలు చేశారన్నారు.కాంగ్రెస్ తో విసిగిపోయిన ప్రజలు కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రేవెల్లి విజయ్ కుమార్,గుమ్మడి కృష్ణరాజు,షేక్ మునీర్,గోమాస సాయి క్రాంతి నామసాని మనీ, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా ఆరోగ్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్





**బెల్లంపల్లి,ఏప్రిల్ 27(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని వంద పడకల ఆసుపత్రిలో బెల్లంపల్లి శాసన సభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి సహకారంతో కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా ఆరోగ్య శిభిరం నిర్వహించారు.ఈ ప్రారంభోత్సవానికి బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట స్వామి హాజరై 100 పడకల ఏరియా ఆస్పత్రిలో కామినేని ఉచిత ఆర్థోపెడిక్ సేవలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ఈ అవకాశాన్ని బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రానున్న రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరుపుకుంటామని,ఈ ప్రోగ్రాం కండక్ట్ చేసిన కామినేని హాస్పిటల్ వారికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కామినేని హాస్పిటల్ వైద్య బృందం,తాజా మాజీ ప్రజాప్రతినిధులు ఓబిసి వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్,అధికారులు,బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు వైద్య సేవల కోసం వచ్చిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రాష్ట్ర మహా సభకు భారీగా తరలిన పార్టీ నాయకులు,కార్యకర్తలు,భిమానులు..



**మెహిదీపట్నం,ఏప్రిల్ 27(సూర్యరేఖ)** వరంగల్ జిల్లా హనుమకొండ ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న నియోజకవర్గ రాష్ట్రోత్సవ సభకు పార్టీ కార్వాన్ ఇన్ చార్జ్ ఠాగూర్ జీవన్ సింగ్ పిలుపు మెరకు కార్వాన్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ముత్యాల భాస్కర్ ఆధ్వర్యంలో విజయవంతంగా కార్వాన్ డివిజన్ లోని బాంజవాడి, కార్వాన్,హనుమాన్ స్ట్రీట్,లక్ష్మీనగర్ బస్తీల నుండి పెద్ద ఎత్తున తరలివెళ్లారు.ఈ సందర్భముగా ఠాగూర్ జీవన్ సింగ్,ముత్యాల భాస్కర్,లు మాట్లాడుతూ... ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ పా ఆర్టీ ఆవిర్భావ రజతోత్సవ సభను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ల అధ్యక్షులు కార్వాన్ రఘు,లంగర్ హౌస్ చంద్రకాంత్.గూడిమల్కాపూర్ ఆదిత్యా యాదవ్,జియాగూడ జి.బాబు,టోలిచౌకి అల్తాఫ్ గొల్కొండ జబ్బార్,తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ లేకుండా తెలంగాణను ఊహించలేం :

**తెలంగాణ రాష్ట్ర సంక్షేమం,అభివృద్ధికై బీఆర్ఎస్ పార్టీయే రక్ష..**
**జియగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నరహరిచారి**



**మెహిదీపట్నం,ఏప్రిల్ 27(సూర్యరేఖ)** తెలంగాణ బానిస సంకెళ్లను తెంపి మనకు స్వేచ్ఛా స్వాతంత్రాన్ని సాధించిన పార్టీ బీఆర్ఎస్ అని జియగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నరహరిచారి అన్నారు.బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గోపిహెూటల్ చోరస్తాలో పార్టీ జెండా ఆవిష్కరించారు.అనంతరం ప్రత్యేక బస్సును నరహరిచారి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రజలు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ...చావు నోట్లో తలపెట్టి కేసీఆర్ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాదు,తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను సంరక్షించింది బీఆర్ఎస్ పార్టీయేనని స్పష్టం చేశారు.పదేండ్లు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపి దేశానికి దిక్సూచిగా నిలిపింది బీఆర్ఎస్ పార్టీ అన్నారు.బీఆర్ఎస్ పార్టీ లేకుండా తెలంగాణను ఊహించలేమన్నారు. వరంగల్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజల నుంచి వస్తున్న అపూర్వమైన ఆదరణను చూసి జడుసుకున్న కాంగ్రెస్,బీజేపీ పార్టీలు ఫేక్ ప్రచారాలకు ఒడిగట్టాయి. అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కేసీఆర్ ప్రవేవపెట్టిన పథకాలను కూడా అమలు చేయలేకపోతున్నదని విమర్శించారు.ఎవరు అవునన్నా కాదన్నా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు.

## స్వేచ్ఛ భారత్ కార్యక్రమంలో పార్క్ శుభ్రమ్ చేసిన గుడిమల్కపూర్ బీజేపీ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ



**మెహిదీపట్నం,ఏప్రిల్ 27(సూర్యరేఖ)** గుడిమల్కపూర్ డివిజన్ లోని కుల్సుంపుర పార్క్ లో అసోసియేషన్ సబ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన స్వేచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ సెంట్రల్ జోన్ గుడిమల్కపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ పాల్గొని పార్క్ శుభ్రమ్ శుభ్రం చేశారు. అనంతరం దేవర వంశీ మాట్లాడుతు స్వేచ్ఛ భారత్ నిర్మాణానికి అహర్నిశలు శ్రమించి దేశ సంపూర్ణ అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తితో అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ స్వేచ్ఛ భారత్‌లో భాగస్వాములు కావాలని దేవర వంశీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సబ్యులు,బీజేపీనాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్



**మెహిదీపట్నం,ఏప్రిల్ 27 (సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గంలోని మెహ్రాజ్ కాలనీలోని మజ్లిస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కలను కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఆపద సమయంలో అత్యవసరంగా అప్పు చేసి వైద్యం చేయించుకున్న పేదలకు రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుందన్నారు.కార్వాన్ నియోజకవర్గంలో ఏ ఒక్కరు వైద్యం కోసం ఇబ్బందులు పడకూడదని ఆశయంతో నా వంతు కృషి చేస్తున్నట్టు తెలిపారు.ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ప్రైవేటు వైద్యశాలలో లక్షలు ఖర్చుచేసి విద్య చేయించుకున్న లబ్ధి దారులు ఆదుకునేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ వేడుకలు




**వరంగల్ సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు..**

**నిజాంపేట,ఏప్రిల్27(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు మండల కేంద్రంలో గ్రామ అధ్యక్షుడు చల్మేటి నాగరాజు బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బీఆర్ఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించి వరంగల్ లో జరిగే రజతోత్సవ సభకు మండలం నుండి బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. బీఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తరుణంలో కేసీఆర్ మళ్లీ సింహంల గర్జిస్తారని,కెసిఆర్ మాట్లాడే మాటల కోసం యావత్ తెలంగాణ ఎదురుచూస్తుందన్నారు. కెసిఆర్ బయటకి వెళ్లడంతో కాంగ్రెస్ నాయకుల్లో గుబులు మొదలైందన్నారు. తెలంగాణలో ప్రతి ఒక్కరూ కేసీఆర్ సర్కార్ నే కోరుకుంటున్నారని,రానున్న ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం పక్కా అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ రంజిత్ గౌడ్,సొసైటీ చైర్మన్ బాపురెడ్డి,యూత్ అధ్యక్షులు మావురం రాజు వెంకటస్వామి,మాజీ సొసైటీ చైర్మన్ కిష్టారెడ్డి, రాములు గౌడ్,తాడెం మల్లేశం నగేష్, నాయిని వెంకటేశం మహేష్ లక్ష్మణ్ బాలయ్య ఫాజిల్, తిరుమల గౌడ్ లక్ష్మినర్సింలు అబ్దుల్ అజీజ్,జిట్టి రమేష్,మోహన్ రెడ్డి,బండారి తిరుమల్,స్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్ లో పహల్గాం ఉగ్ర దాడిని నిరసిస్తూ కృష్ణానంద గురు ఆధ్వర్యంలో మృతులకు నివాళులు





**పరిగి,ఏప్రిల్ 27 (సూర్యరేఖ)** జమ్మూ కాశ్మీర్లో పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ బసిరెడ్డిపల్లి కృష్ణానంద గురు ఆధ్వర్యంలో మృతులకు నివాళులర్పించారు.వికారాబాద్ జిల్లా పరిగి మండలం బసిరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం కృష్ణనంద గురు ఆధ్వర్యంలో పుణ్యక్షేత్రంపై ర్యాలీ తీస్తూ నినాదాలు చేస్తూ నివాళులర్పించడం జరిగింది.అనంతరం కృష్ణ నందాగురు స్వామి మాట్లాడుతూ...ఇలాంటి ఉగ్రదాడి చాలా బాధాకరమని,ఈ సంఘటన కేవలం యాత్రికుల పైన జరిగిందని కాదు యావత్ భారత దేశ హిందువులపై డడిగా పరిగణిస్తున్నామని తెలిపారు.భారతదేశంలోనే ఉంటూ పాకిస్తానీలకు మద్దతు తెలిపే ముస్లింలు కూడా ఉన్నారని తెలిపారు.అక్బరుద్దీన్ ఓవైసీ పార్లమెంటులో హిందువులపై ముస్లింలు దాడి చేసే విధంగా వాక్యానించడం వల్లనే ఇలాంటి దాడులకు ముస్లింలు పాల్పడుతున్నారని తీవ్రంగా మండిపడ్డారు.పాకిస్తాన్ ఉగ్రవాదులకు పాకిస్తాన్ రాజ్యానికి తగిన బుద్ధి త్వరలోనే భారతదేశ సైన్యం చూపిస్తుందని తెలిపారు.అవసరమైతే భారత దేశ రక్షణ కోసం మేము సైనికులమై పోరాడుతామని తెలిపారు.ఉగ్రదాడికి పాల్పడిన పాకిస్థాన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని క్రిష్ణగిరి క్షేత్రం నుండి ప్రభుత్వానికి విన్నవిస్తున్నాం అని తెలిపారు. అనంతరం నరసింహ మాట్లాడుతూ పాకిస్తానీలకు భారతదేశం సింధు జలాలు అందిస్తే భారతదేశ హిందువుల రక్తాన్ని కళ్ల చూస్తున్న పాకిస్తాన్ ఉగ్రదాడిని ఖండిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణానంద స్వామి సేవ సంస్థ అధ్యక్షులు మహేందర్ మహారాజ్,లాలప్ప శంకర్ విఠల్ కరుణాకర్, నరసింహ వేమన్న శ్రీశైలం ఖాజా జగన్నాథ్,వివిధ గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ జెండా మోసిన వారికీ అన్ని రకాల పదవులు





**పారిజాత నర్సింహరెడ్డి,హరివర్ధన్ రెడ్డి,పరమేశ్వర్ రెడ్డి**
**కాంగ్రెస్ పార్టీ డివిజన్,బ్లాక్ కమిటీలకు పోటాపోటీగా దరఖాస్తులు..**

**ఉప్పల్,ఏప్రిల్ 27 (సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ..పార్టీ కోసం పని చేసిన వారికే అన్ని రకాల నామినేటెడ్ పదవులను ఇవ్వనున్నట్లుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ పారిజాత నర్సింహరెడ్డి,జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,లు పేర్కొన్నారు. శనివారం రాత్రి ఉప్పల్ బగాయత్ లోని ఓ ఫంక్షన్ హాల్ ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది.సమావేశంలో జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడి మృతులకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీనే నమ్ముకుని పని చేయడం వల్లనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు డివిజన్,బ్లాక్ కమిటీలను ఏర్పాటుకు దరఖాస్తుల స్వీకరణ జరిగింది. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ పారిజాత నర్సింహరెడ్డి,జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందు ముల పరమేశ్వర్ రెడ్డి, లకు ఔత్సాహికులు ఈ రెండు రకాల పోస్టులకు పోటాపోటీగా దరఖాస్తు చేసుకుంటున్నారు.పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్త ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పారిజాత నర్సింహరెడ్డి,హరివర్ధన్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి,లు సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సునీత రావు చెర్లపల్లి ఉప్పల్,కాప్రా డివిజన్ కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి రజిత పరమేశ్వర్ రెడ్డి, స్వర్ణరాజ్ శివమణి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు గంగుల లక్ష్మి,మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకు లు,మహిళ,యూత్ కాంగ్రెస్,ఎస్సీ సెల్,బీసీ సెల్, ఎన్ఎస్ యుఐ కాంగ్రెస్ కార్యకర్తలు,తదితరులు పాల్గతదితరులు

# బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర మాజీ కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్





**ఉప్పల్,ఏప్రిల్ 27 (సూర్యరేఖ)** బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమరవీరులకు నివాళులర్పిస్తూ ఆదివారం ఉప్పల్ బీరప్పగడ్డలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్ పార్టీ జెండా ఎగరవేశారు.'చలో వరంగల్' సభకు హాజరవ్వడానికి పార్టీ నాయకులందరూ పెద్ద ఎత్తున వాహనాలలో బయలుదేరారు.ఈ సందర్భంగా నేర్ధం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ. పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆయన పార్టీ నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఎప్పుడు మర్చిపోరని పేర్కొన్నారు.పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో తిరిగి పార్టీ అధికారంలోకి వస్తుందని, ప్రజలకు అప్పుడే సరియైన న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదన్న రవి శ్రీనివాస్ రెడ్డి,సతీష్ముజుంబర్ బాయ్ రాజిరెడ్డి రాజు, శ్రీనివాసచారి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజితోత్సవ సభకు తరలి వెళ్లిన నాచారం బీఆర్ఎస్ శ్రేణులు





**జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్**

**ఉప్పల్,ఏప్రిల్ 27 (సూర్యరేఖ)** వరంగల్ లో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు నాచారం డివిజన్ నుండి భారీ సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.సుమారు 400 మంది సభకు ఆదివారం తరలి వెళ్లారు. స్థానిక నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తిరిగి రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రె స్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమ లుపరచలేదని కార్పొరేటర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ సాధించి ప్రజల పక్షాన నిలిచిన బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఎప్పుడు మర్చిపోలేరని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రజలు మళ్లీ కెసిఆర్ రావాలని కోరుకుంటున్నారని కార్పొరేట ర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ అండ్ చెక్కు అందజేత..



**నిజాంపేట,ఏప్రిల్27(సూర్యరేఖ)**మండల పరిధిలోని నందిగామ గ్రామంలో గ్రామానికి చెందిన మహమ్మద్ ఖలేదా,కు రూ. 21 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రామ కాంగ్రెస్ నాయకులు చేతుల మీదుగా అందజేయడం జరిగింది.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకు సహకరించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లింగస్వామి,రాజగోపాల్,అంజయ్య,ప్రకాష్, అంజిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.


## నిజాంపేటలో వరి ధాన్యం కొనుగోలు చేసేది ఎప్పుడు.?


**ప్రారంభించి 15 రోజులు అవుతున్న కాంటలు కాని వైనం..**
**ఈ అకాల వర్షాలకు అయోమయానికి గురవుతున్న రైతన్నలు..**



**నిజాంపేట,ఏప్రిల్27(సూర్యరేఖ)**మండల కేంద్రంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం గత 15 రోజుల క్రితం కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించినప్పటికీ నేటికీ కాంటాలు ప్రారంభించకపోవడం ఏంటని రైతులు ప్రశ్నిస్తున్నారు.ఈ అకాల వర్షాలకు ఎండబోసిన ధాన్యం కాస్త తడుస్తుందని రైతులు ఆందోళనకు గురవుతున్నారు.వేరే గ్రామాలలో కాంటలు ప్రారంభమై లారీలలో రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించడం జరుగుతుంది. నిజాంపేట సొసైటీ కేంద్రానికి ఇప్పటికీ బీహార్ హమాలీలు రాకపోవడం కాంటాలు ప్రారంభించకపోవడం జరుగుతుందని రైతులు ఆరోపిస్తున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ చూపి కొనుగోలు కేంద్రాలలో కాంటలు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## చిలుకానగర్ డివిజన్ కురుమ సంఘం నూతన కార్యవర్గం..





**ఉప్పల్,ఏప్రిల్ 27(సూర్యరేఖ)** కురుమ సంఘం చిలుకానగర్ డివిజన్ ఎన్నికలు ఉప్పల్ లోని బీరప్ప స్వామి దేవాలయంలో ఆదివారం ఎన్నికల అధికారి డాక్టర్ కంకల ఎలేందర్ కురుమ,కడకంచి ఎట్టయ్య కురుమ,ల ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు.ముఖ్య అతిథిదులుగా రాష్ట్ర కార్యదర్శి గొరిగే మల్లేష్ కురుమ,రాష్ట్ర ఉపాధ్యక్షులు గొరిగి రమేష్ కురుమ,డాక్టర్ వీరయ్య కురుమ,డాక్టర్ లక్ష్మయ్య కురుమ,ఎన్ఐఎన్ సైంటిస్ట్,చెన్నయ్య కురుమ,ఎన్ఐఎన్ సైంటిస్ట్ రేవు కిష్టయ్య కురుమ అధ్యక్షులు జోన్,చౌదరపల్లి పర్వతాల కురుమ,జోన్ ప్రధాన కార్యదర్శి జన్ని రఘు కురుమ,వెలుగుట చైర్మన్ డాక్టర్ రమాదేవి, మోటే నరసింహ కురుమ,కర్రే శ్రీనివాస్ కురుమ,శాగ పెంటయ్య కురుమ,బట్కిరి బీరప్ప కురుమ,బోడపట్ల కనకయ్య కురుమ,దాసరి కొండ లక్ష్మయ్య,మరాటి వెంకటేశం కురుమ,దయ్యాల శ్రీశైలం కురుమ,లు హాజరయ్యారు.కాశ్మీర్ లో స్వర్గస్థులలైన హిందువుల ఆత్మ శాంతి చేకూరాలని 2 నిమిషాలు మౌనం పాటించారు.చిలుకానగర్ డివిజన్ కమిటీ అధ్యక్షులుగా గొరిగే ఐలయ్య కురుమ ఉపాధ్యక్షులుగా బోడపట్ల రాజు కురుమ,మరాఠీ శ్రీనివాస్ కురుమ,ప్రధాన కార్యదర్శిగా చిన్నం సిద్ధులు కురుమ,సంయుక్త కార్యదర్శిగా నర్రి మహేందర్ కురుమ,సహాయ కార్యదర్శిగా బుగ్గ సాయి బాబా కురుమ,కోశాధికారిగా కౌశిక సత్యనారాయణ కురుమ సలహాదారులుగా ఆవుల లక్ష్మయ్య కురుమ,కమిటీ సభ్యులుగా కడగంచి రామాంజనేయులు కురుమ,డాక్టర్ రమాదేవి కురుమ,బండ చంద్రశేఖర్ కురుమ రాజగిరి కమల కురుమ,మెట్టు రమేష్ కురుమ ముత్యంగారిలత కురుమ గొరిగే పెద్ద మల్లేష్ కురుమ,కొల్లు లక్ష్మి కురుమ,లను ఎన్నుకున్నారు.

# క్రీడా స్ఫూర్తితో జీవితంలో విజయాలు





**క్రీడలతో శారీరక,మానసిక ఉల్లాసం..**
**గెలుపోటములను సమానంగా స్వీకరించాలి..**
**తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ దండ రాజిరెడ్డి**

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 27 (సూర్యరేఖ)** క్రీడా స్ఫూర్తితో విద్యార్థులకు జీవితంలో ఒడిదుడుకులను తట్టుకునే శక్తి అలవాటు అవుతుందని,తద్వారా జీవితంలో విజయం సుసాధ్యమని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ దండ రాజిరెడ్డి అన్నారు. అయోధ్యలో మే 2 నుంచి 5వ తారీఖు వరకు జరిగే 22వ అఖిలభారత అంతర వ్యవసాయ విశ్వవిద్యాలయాల క్రీడలు ఆటల పోటీలకు 40 మంది టీమును ఈ సందర్భంగా ఆయన జెండా ఊపి విశ్వవిద్యాలయం టీం ప్రారంభించారు.ఈ సందర్భంగా వైస్ ఛాన్సర్ డాక్టర్ దండ రాజిరెడ్డి మాట్లాడుతూ. విశ్వవిద్యాలయంలో క్రీడా ప్రాంగణాలు కచ్చితంగా ఉండేలా చూస్తున్నామని అన్నారు. క్రీడల ద్వారా అలవాటయ్యే శారీరక, మానసిక ఉత్సాహంతో చదువులో విద్యార్థులు రాణిస్తారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.క్రీడల్లో పాల్గొనడం ద్వారా గెలుపోటమును సమానంగా స్వీకరించే స్ఫూర్తి పెరుగుతుందని,అది జీవితంలో చాలా ముఖ్యమని ఈ సందర్భంగా వైస్ చాన్సర్ అన్నారు.విద్యార్థులు రోజు కొంత సమయాన్ని ఆటల పోటీలకు కేటాయించాలని కోరారు.వర్సిటీ విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ జే.చీనా నాయక్ మాట్లాడుతూ. విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాలలు అన్నిట్లో విద్యార్థుల ఫిజికల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ సంబంధించిన సౌకర్యాలు కల్పిస్తామని, విద్యార్థులు ఈ మౌలిక సదుపాయాలను సద్విని యోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రిజిస్టర్ డాక్టర్ భగవాన్ రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పోతరాజు




ప్రశాంత్ మోజెర్ల ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య,మల్యాల అసోసియేట్ డీన్ డాక్టర్ వెంకటలక్ష్మి,ప్రొఫెసర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# పహల్గాం యాత్రికులపై ఉగ్రవాద దాడి అమానుషం






**ఈసీఐఎల్ వాకర్స్ క్లబ్,చర్లపల్లి కాలనీల సమాఖ్య**

**ఉప్పల్,ఏప్రిల్ 27(సూర్యరేఖ)** జమ్ము కాశ్మీర్ పహల్గాం పర్యాటకులపై ఉగ్రవాదముష్కర్ల దాడి రాక్షస చర్య అని ఈసీఐఎల్ వాకర్స్ క్లబ్,చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు.పహల్గంలో యాత్రికులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల రాక్షస చర్యను నిరసిస్తూ మృతులకు నివాళి అర్పిస్తూ ఆదివారం ఉదయం ఈసీఐఎల్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాదాపు 150 మంది పైనే సభ్యులు ఈసీఐఎల్ గ్రౌండ్ నుంచి కుషాయిగూడ పోలీస్ స్టేషన్ మీదుగా ఈసీఐఎల్ బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తాకు చేరుకొని మృతులకు నివాళులు అర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆ తర్వాత కాప్రా సర్కిల్ కార్యాలయంకు చేరుకొని ఉగ్రవాదంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కు పాదం మోపాలంటూ జాతిపిత మహాత్మా గాంధీకి వినతిపత్రం సమర్పించారు.సమతా ర్యాలీ సాగిన దారి పొడవున పెద్దలు,మహిళలు ముఖ్యంగా చిన్నారులు ఒక చేత్తో జాతీయ జెండా మరో చేత్తో ప్లకార్డులను చేత పట్టుకొని వత్తుకున్నాం కంటిలో తడిని ఎత్తుకుంటాం భారత్ జెండాను,కరో కరో సంఘర్ష్ కరో హమ్ తుమారా సాథ్, ఉగ్రవాదం నశించాలి,భారత్ మాతాకీ జై అంటూ దిక్కులు పిక్కటిల్లెల నినదించారు.ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మారెడ్డి, ఈసీఐఎల్ వాకర్స్ క్లబ్ సభ్యులు రవీందర్,పోతగాని రాజు గౌడ్,గణేష్ ముదిరాజ్ కనుకుల రజనీకాంత్ రెడ్డి,మల్లేష్ గౌడ్,మండల విజయ్ గౌడ్,అంజి, వెంకట్ గిరి మోహన్ రెడ్డి ఎంపల్లి క్రాంతి రణదేవ్, వెంకట్ రెడ్డి,రవి,గణేష్ రెడ్డి చిన్నారులు మహిళలు, పాల్గొన్నారు.

# పోలీసులు మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గడ్డం వినోద్





**బెల్లంపల్లి,ఏప్రిల్ 27 (సూర్యరేఖ)** తాండూర్ మండలం మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలో నర్సాపూర్ గ్రామపంచాయతీ ఆదివాసీలు కోసం ఉచిత మెడికల్ మెగా శిబిరానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ హాజరై కార్యక్రమాని ప్రారంభించారు.ఆదివాసీల సాంప్రదాయం ప్రకారం గుస్సాడీ నృత్యంతో ఘనంగా స్వాగతం పలికారు మారుమూల ప్రాంతం వైద్యానికి చాలా దూరంలో ఉన్నారు.వారికి అవగాహనతో పాటు మెరుగైన వైద్యం అందించడంలో పోలీసులు ప్రభుత్వ సహాయ సహకారాలతో ఎల్లప్పుడూ మెరుగైన వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే ఆదివాసీ ఆడపడుచులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపి రవికుమార్ తాండూర్ మండల్ సిఐ కుమారస్వామి మాదారం ఎస్ఐ సౌజన్య మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురళీధర్, తాండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఈసా, మాజీ ఎంపీపీ సిరంగి శంకర్,మాజీ గ్రంథాలయ చైర్మన్ మహేందర్ రావు ఆదివాసి సంఘం నాయకులు ఆదివాసీ ప్రజలు, తదితర కాంగ్రెస్ నాయకులు మెడి లైఫ్ హాస్పిటల్ డాక్టర్ కుమారస్వామి,అవని హాస్పిటల్ డాక్టర్ రఘువంశీ,హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభ గ్రాండ్ సక్సెస్ : కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

**బీఆర్ఎస్ పార్టీ వరంగల్ రజితోత్సవ సభకు భారీగా బయలుదేరిన చిల్కానగర్ డివిజన్ నాయకులు**



**ఉప్పల్,ఏప్రిల్ 27 (సూర్యరేఖ)** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభకు కార్పొరేటర్ కార్యాలయం నుండి సుమారు 400 మంది బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో బయలుదేరి సభకు వెళ్లారు.కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.అనంతరం పిస్తా హౌస్ చౌరస్తాలో కార్పొరేటర్ గీతా ప్రవీణ్ బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించారు.అనంతరం అక్కడ నుండి ఉప్పల్ బగాయతుకి చేరుకొని ఉప్పల్ నుండి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జెండా ఊపి అక్కడ నుండి వరంగల్ సభకు బయలుదేరడం జరిగింది.


## కాలభైరవ ఆలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు..



**ఉప్పల్,ఏప్రిల్ 27(సూర్యరేఖ)** చలో వరంగల్ భారత రాష్ట్ర సమితి రజోత్సవ విజయవంతం కావాలని ఆదివారం ఉప్పల్ బాగాయత్ లోని స్వయంభూ కాలభైరవ స్వామి ఆలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భారీ బహిరంగ సభకు ఉప్పల్ ప్రజలు పెద్ద ఎత్తున స్వయంగా తరలి వస్తున్న వారికి స్వాగతం పలికేందుకు అవసరమైన ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మళ్లీ కెసిఆర్ పాలన కావాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


## పారిశుద్ధ కార్మికులకు ఆర్థిక సాయం..

**శివంపేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి**



**శివంపేట,ఏప్రిల్ 27 (సూర్యరేఖ)** శివంపేట్ మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు శివంపేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి తనవంతుగా కార్మికులకు ఒక్కొక్కరికి రూ.2 వేలు అందజేయడం జరిగింది.తన సొంత డబ్బులు రూ.8 వేలు కార్మికులకు అందజేశారు.నగదుతో పాటు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు.కార్మికులకు ప్రజల ఆపద్బాంధవుడు శివంపేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి అందజేయడం జరిగింది.వారికి ఏ ఆపద వచ్చిన నేను ఉంటానని మాట ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు షఫీ ఉద్దీన్,మాజీ సర్పంచ్ తాటి కృష్ణయ్య,నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి,దుర్గారెడ్డి, తిరుపతిరెడ్డి,రాజు,సివిఆర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉగ్ర దాడికి నిరసనగా క్రొవొత్తుల ర్యాలీ



**చేగుంట,ఏప్రిల్27(సూర్యరేఖ)**కాశ్మీర్ లో ఇటివల జరిగిన ఉగ్రదాడికి నిరసనగా చేగుంట మండల పరిధిలోని చందాయి పేట్ గ్రామస్తులు ఆదివారం రాత్రి క్రొవొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఇలాంటి చర్యలు ఇక ముందు జరుగకుండా కేంద్ర ప్రభుత్వం గట్టిగా జవాబు చెప్పాలన్నారు. మృతులకు శాంతి చేకూరాలనీ,వారి కుటుంబాలకు ధైర్యం ప్రసాదించే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు,వివిధ సంఘాల అధ్యక్షులు,మైనార్టీ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ కేసీఆర్ పాలనే కావాలంటున్న యావత్ తెలంగాణ





**తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడేందుకు పుట్టిందే గులాబీ జెండా :**
**కేసీఆర్ వైపే రాష్ట్ర ప్రజలు..**
**కేసీఆర్ మాటలు వినేందుకు భారీగా తరలివెళ్ళిన ప్రజలు..**
**ఊరూరా ఉప్పెనల కదిలిన గులాబీ సైన్యం..బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణలు**
**గులాబీమయమైన రహదారులు..**
**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి**





**రాజేంద్రనగర్,ఏప్రిల్ 27(సూర్యరేఖ)**స్వపరిపాలన కోసం సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఏడాదిన్నర పాటు సాగిన కాంగ్రెస్ అరాచక పాలన నుంచి ప్రజలు విముక్తి కోరుతున్నారని మళ్లీ కేసీఆర్ పాలనే కావాలని యావత్ తెలంగాణ కోరుకుంటున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. వరంగల్ రజతోత్సవ సభకు వెళ్తున్న బస్సుల ర్యాలీని పట్లోళ్ల కార్తీక్ రెడ్డి దుర్గానగర్ లో ప్రారంభించారు.అంతకుముందు హైదర్ గూడ అత్తాపూర్,ఉప్పర్ పల్లి శివరాంపల్లి మైలార్ దేవ్ పల్లి ప్రాంతాలలో పార్టీ జెండాలను ఆయా డివిజన్ల అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి ఎస్.వెంకటేష్ కురుమ,వనం శ్రీరామ్ రెడ్డి,లతో కలిసి పార్టీ జెండాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ. మృత్యు ఒడిలోకి వెళ్లి..తెగించి పోట్లాడి తెలంగాణ సాధించింది కేసీఆర్ అని..తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి దేశంలోనే మొదటి స్థానంలో నిలిపింది కేసీఆర్ అని వెల్లడించారు. హింసకు తావు లేకుండా రాజ్యాంగ బద్ధంగా తెలంగాణ రాష్ట్రం సాధించిన కేసీఆర్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం నిర్మాణాత్మక పాలన అందిస్తే.. రేవంత్‌రెడ్డి పాలన దుర్మార్గంగా రాక్షసంగా నడుస్తున్నదన్నది మండిపడ్డారు.ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ పార్టీ ఒక్కటే తెలంగాణలో సుభిక్షం చేస్తుందనేది సుస్పష్టమైదన్నారు.బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేస్తున్న ఎల్కతుర్తి సభ చారిత్రాత్మక సభ కానున్నారు. మహాకుంభమేళా తరహాలో యావత్ తెలంగాణ తరలివచ్చి సభ విజయవంతానికి కదలి వెళుతున్నారని పేర్కొన్నారు.ప్రజలను మభ్యపెట్టి. అడ్డగోలు హామీలు ఇచ్చి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలన మళ్లీ 20 ఏళ్ల కింద ఉన్న తెలంగాణ పరిస్థితులను తీసుకొచ్చిందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి విమర్శించారు.రాష్ట్రంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా ప్రజలంతా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వైపే చూస్తున్నారని తెలిపారు.మరోసారి మన ప్రభుత్వం రావాలి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రతిన పూనుదాం అని పిలుపునిచ్చారు.ఎవరికి వాళ్లుగా స్వచ్ఛందంగా వస్తున్నారని చెప్పారు.కేసీఆర్ ఏం మాట్లాడుతారో వినాలనే ఉత్సాహం కాంగ్రెస్ నాయకులకే ఎకువగా ఉన్నదని తెలిపారు.లక్షలాది మంది తరలి వచ్చే ఈ సభ ప్రపంచ చరిత్రలోనే ఒక గొప్ప సభ కానుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కోలన్ సుభాష్ రెడ్డి,డి.రమేష్ ముదిరాజ్,సోమ శ్రీనివాస్ గుప్తా,రాము యాదవ్ రఘు యాదవ్,రాజేష్ యాదవ్,రావుల జంగయ్య చిత్తారి సూర్యం,మహేందర్ ముదిరాజ్, సురేష్ ముదిరాజ్ అప్పారెడ్డి ముఖేష్,నాగని సురేష్,జీవన్ దాస్ యాదగిరి భాస్కర్, మల్లేష్ లక్ష్మీరాజ్ ధనుంజయ్,బంగి శ్రీనివాస్, పుప్పాల లక్ష్మణ్ నరేందర్ రెడ్డి,కొంపల్లి జగదీష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు





**మందమర్రి,ఏప్రిల్ 27(సూర్యరేఖ)** మందమర్రి పట్టణంలోని బాలాజీ గ్రామర్ ఉన్నత పాఠశాల లో 1999-2000 వ సంవత్సరంలో పదోవ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ వేడుకలను అపూర్వంగా నిర్వహించారు.జిల్లా కేంద్రంలోని నార్త్ ఇన్ కన్వెన్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళన వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఆనాటి విద్యార్థులు ఒకే వేదిక మీద కలవడంతో కొందరు ఉద్వేగానికి లోనయ్యారు.ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని, గత స్మృతులను నెమరేసుకున్నారు. ఇన్ని ఏళ్ల తర్వాత ఉద్యోగాలతో సంసార జీవితంలో బిజీగా ఉంటున్న వీరంతా ఒక్క చోటికి చేరి సందడి చేశారు. నాడు తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఆత్మీయంగా శాలువాతో సత్కరించి,జ్ఞాపికను అందజేసి వారిని గౌరవించారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ గురువులు, తల్లిదండ్రుల ఆశీస్సుల మేరకు వారి వారి స్థాయిలలో జీవితంలో స్థిరపడం జరిగిందని తెలిపారు. గురువులను,చిన్ననాటి స్నేహితులను ఒకే వేదిక మీద కలవడంతో తిరిగి బాల్యంలోకి వెళ్లినట్లు అనిపిస్తుందని,ఆనాటి బడి జ్ఞాపకాలను గుర్తు చేసి మనస్సుకు హాయి నింపడం ఆనందంగా ఉందని, మాకు చక్కటి ఉత్సాహంతో పాటు గర్వంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.ఈ వేడుకలలో పాఠశాల ప్రిన్సిపాల్ రాంబాబు వెంకటేశ్ మల్లేశ్వరి ప్రసాద్‌సాయి బాబావేణు లక్ష్మణ్ గణపతి వెంకటేశ్వర్లు, పూర్వ విద్యార్థులు పాఠశాల సహచర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులను సన్మానించిన ఆర్టిసి కార్మికులు

**బెల్లంపల్లి,ఏప్రిల్ 27(సూర్యరేఖ)** ఆర్టీసీ ఆసిఫాబాద్ డిపో మేనేజర్ విశ్వనాథ్ ను ట్రాన్స్ఫర్ చేయించి,కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కృషి చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి,జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి లను ఆర్టీసీ కార్మికులు ఆదివారం ఘనంగా శాలువాతో సన్మానించారు. ఆసిఫాబాద్ లో కార్మికులు సన్మాన సభ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ...ఆర్టీసి కార్మికులు పని భారం,ఇతర సమస్యలతో బాధపడుతున్నారని అన్నారు.వారి సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు దివాకర్, రాగులయ్య అనంతరావు,బిజెపి నాయకులు కృష్ణ దేవరాయలు,భరత్ కుమార్, మహీధర గౌడ్,మల్లేష్,పుట్ట కుమార్,తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా హరిదాసు పురాలో ఉరపోచమ్మ ఆలయ14వ వార్షికోత్సవ వేడుకలు.



**మెహిదీపట్నం,ఏప్రిల్ 27 (సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గం పరిధిలోని లంగర్ హౌస్ డివిజన్ హరిదాసు పురాలోని శ్రీశ్రీశ్రీ ఉరపోచమ్మ ఆలయం 14వ వార్షికోత్సవ వేడుకలు స్వస్తిశ్రీ చంద్రమాన విశ్వావసు నామ సంవత్సర చైత్ర బహుళ చతుర్దశి,అమావాస్య ఆదివారం బస్తీ సంక్షేమ సంఘం అధ్యక్షులు భోగి మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.వార్షికోత్సవం సందర్భంగా పూజ కార్యక్రమాలు ఉ.5గం.లకు అభిషేకం,అమ్మవారి అలంకరణ,హవన కార్యక్రమం, అన్నదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీకాంత్,కోశాధికారి తేజ,బస్తీ ప్రముఖులు పరమేష్,బాలక్ దాస్ ఎల్లమయ్య,జ్ఞానేశ్వర్,బి.వినోద్,ఎన్.వినోద్, దేవరాజ్ మాదిగ ఉమాపతి మాసూరి అంజనీ కుమార్,దుర్గాప్రసాద్ తధితరులు పాల్గొని సేవలందించారు.

## చలో వరంగల్ బీఆర్ఎస్ పార్టీ 25 వ రజితోత్సవాల సభకు కర్లీ వెళ్లిన శ్రేణులకు వాటర్ బాటిల్స్ అందజేసిన రేగళ్ల సతీష్ రెడ్డి



**ఉప్పల్,ఏప్రిల్ 27 (సూర్యరేఖ)** చలో వరంగల్ బీఆర్ఎస్ పార్టీ 25 వ రజితోత్సవాల సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం కాప్రా డివిజన్ నుండి తరలి వెళ్లిన నాయకులకు,కార్యకర్తలకు తమ వంతు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా వాటర్ బాటిల్స్ ను తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు రేగళ్ల సతీష్ రెడ్డి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ రాష్ట్ర నాయకులు,ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయంలో కుంకుమ అర్చన,అన్న ప్రసాద వితరణ..



**ఉప్పల్,ఏప్రిల్ 27 (సూర్యరేఖ)** ఉప్పల్ శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయంలో చైత్ర మాస అమావాస్య సందర్భంగా శ్రీ మహామ్మాయి దేవి ప్రత్యేక అలంకరణ,అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి,ఉప్పోజి బిక్ష పతి రాజు గోపాలచారి,శ్రీను,విజయ్,పల్లెర్ల గోపి, చోల్లెటి బ్రహ్మ చారి పురుషోత్తం శ్రీనివాస్ శ్రీధర్ శ్రీనివాస్ గౌడ్,మందుముల అంజిరెడ్డి గుజ్జుల నరసింహ రెడ్డి,శ్రీనివాస్,మల్లేశ్,మహేష్, సంతోష్ సాయి శివ ఉపేందర్ గౌడ్ శ్రీకాంత్ చారి పాపయ్యగౌడ్ మల్లేశ్ రవి జంగయ్య తురాయి దాస్ మహేందర్,పుడురి క్రిష్ణారెడ్డి,కృష్ణ,నరసింహ చారి,తీగ విఠల్ రావు నర్సింగ్ రావు,జగన్,సదానంద్ గౌడ్,రాజు,కృష్ణ,మోహన్ రెడ్డి, పసుపునేటి రమేష్,ప్రశాంత్ కుమార్,పవన్ కుమార్,వెంకటేశ్,భవాని శంకర్ సాయిరాం,గౌతమ్ చారి,సంతోష్ కుమార్,అశోక్ గౌడ్,తదితర భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# కశ్మీర్ అభివృద్ధిని ఓర్వలేకే ఉగ్రదాడి





**మన్ కీ బాత్ కార్యక్రమంతో ప్రజలకు చేరువగా ప్రధాని..**
**ఉగ్రదాడి దోషులను వదిలిపెట్టం:**
**రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్**

**రాజేంద్రనగర్,ఏప్రిల్27(సూర్యరేఖ)** దేశ ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ ప్రజలకు మంకీ బాత్ కార్యక్రమంతో మరింత చేరువయ్యారని రాజ్యసభ సభ్యులు బిజెపి జాతీయ ఓబిసి అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు.ప్రతి పౌరుడితో మాట్లాడాలని ఒక నూతన ఆలోచనతో మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ప్రధాని మోడీ చేపట్టారని వివరించారు.ఆదివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శివరాంపల్లి ప్రజా భవన్ లో డివిజన్ బిజెపి అధ్యక్షులు బాబురావు ఆధ్వర్యంలో మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ లక్ష్మణ్ రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంగి రాజభూపాల్ గౌడ్,రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి,లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ జమ్మూకశ్మీర్ సాధిస్తున్న అద్భుత పురోగతిని చూసి ఓర్వలేకే..ఉగ్రవాదులు అమాయకులపై దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న భారత్ ను ప్రధానిగా మోడీ అధికారం చేపట్టాక మరింత వేగంగా అభివృద్ధి చేశారని అన్నారు. దేశంలోనే కాకుండా విదేశాలలోనూ ప్రధాని మోడీకి ప్రత్యేక మైన అభిమానులు ఉన్నారని అన్నారు. ప్రధాన మంత్రి మోడీ దేశ రక్షణ కు



పెద్దపీట వేస్తున్నారని అన్నారు.ఉగ్రదాడులు ఇతర నేరాలను అదుపు చేయడంలో ప్రధాని ఎంతో చొరవతో పనిచేస్తున్నారని వివరించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగుతుందని ప్రజలు బిజెపికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి ప్రభాకర్ రెడ్డి కొమురయ్య,అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్ బొక్కబాల్ రెడ్డి,సత్యనారాయణ ముదిరాజ్ కోరని సదానందం,ఎస్.విజయ్ కుమార్,కాడేం సుధాకర్ జోగిరవి,వేముల మల్లేష్ రాచూరి రాజశేఖర్ సోల్కర్ రెడ్డి ఎన్.జగన్ బాబురావు అడికె జనార్ధన్,కిరణ్ చారి నాగేష్ యాదవ్,హరి కిషన్ జీ,జి,రవి కాంత్ రెడ్డి ఎస్.విటల్,బండారి బాలకృష్ణ,బిక్షపతి యాదవ్ సందీప్ ముదిరాజ్ కోరని క్రాంతి,రాహుల్ రెడ్డి,రావుల భాస్కర్ మురళీధర్ రెడ్డి,మన్మోహన్ రెడ్డి,కోవాకుల బాబు రాకేష్ గౌడ్,మల్లేష్ చారి పద్మావతి,ఉమా అల్లాల అనురాధ ఎడ్లకాడి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఓరుగల్లు సభకు తరలిన రజతోత్సవ రథాలు







**మందమర్రి,ఏప్రిల్27(సూర్య రేఖ)** బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా చరిత్రలో నిలిచిపోయే విధంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తి మండలం చింతలపల్లిలో నిర్వహించిన రజతోత్సవ బహిరంగ వేడుకకు మందమర్రి నుండి గులాభి దళం కదనోత్సాహంతో రథాల్లో ఓరుగల్లుకు తరలివెళ్లారు. మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని గ్రామాలు,పట్టణంలోని 24 వార్డులలో పండగ వాతావరణంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం జై తెలంగాణ నినాదాలతో హోరెత్తిస్తూ ఈ రజతోత్సవ వేడుకలకు పట్టణ మండల నాయకులు,మహిళా నాయకురాళ్లు,కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. కార్యకర్తలను వాహనాల్లో సభకు తరలించేలా బస్సులు,కార్లు,ఇతర ప్రైవేట్ వాహనాలను సమకూర్చారు.సుదూర ప్రయాణం చేయాల్సి ఉన్నందున భోజనం,తాగునీటి వసతుల పర్యవేక్షణకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఎప్పటికప్పుడు పర్య వేక్షణ కోసం పార్టీ నేతలకు వార్డు ఇంచార్జ్ లకు బాధ్యతలు అప్పగించారు. అదేవిధంగా సభకు వెళ్లే ప్రతి వాహనానికి సంఖ్య,ఇంచార్జ్ పేరు,సెల్ నెంబర్ తో స్టిక్కర్ ఏర్పాటు చేశారు. ఆయా ఇంచార్జ్ లు నియోజక వర్గ ఇన్చార్జితో సమన్వయం చేసుకునేలా పార్టీ నాయకత్వం ఏర్పాట్లు చేసింది. సభను విజయవంతం చేసేందుకు పార్టీ జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్,చెన్నూర్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ రాజా రమేష్ లు జన సమీకరణకు పార్టీ నేతలతో ఎప్పటికప్పుడు చర్చలు జరిపి శక్తి వంచన లేకుండా కృషి చేశారు.రజతోత్సవ సభకు ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారని పార్టీ నాయకులు వెల్లడించారు.

**బీఆర్ఎస్ తమ రాజకీయ ప్రాబల్యాన్ని తిరిగి స్థాపించాలనే లక్ష్యంతో...**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత గులాబి పార్టీ రెండు పర్యాయాలు అధికారం చేపట్టింది. పదేళ్లుగా తిరుగులేని పార్టీగా అవతరించి,మూడోసారి కూడా పీఠం ఎక్కాలనే ఉత్సాహంతో ఉన్న ఆ పార్టీకి కాంగ్రెస్ పార్టీ బ్రేకులు వేసింది. అధికారం చేజార్చుకున్న బీఆర్ఎస్ తిరిగి ప్రజా క్షేత్రంలోకి వెళ్ళడం ద్వార పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు కేసీఆర్ పూనుకున్నారు.ఈ సభ ద్వార తమ రాజకీయ బలాన్ని చాటి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపాలని భావిస్తున్న కేసీఆర్ గత బీఆర్ఎస్ పాలనలో సాధించిన విజయాలను కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు,వైఫల్యాలను లేవనెత్తి కార్యకర్తలకు జోష్ నింపుతూ,ప్రతిపక్ష స్థానంలో పోరాటం చేసేందుకు సిద్ధం కావాలని వేదిక ద్వారా పిలుపు ఇవ్వనున్నారు.

## వరంగల్ సభకు తరలి వెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు..




**రాజేంద్రనగర్,ఏప్రిల్ 27** ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభతో బీఆర్ఎస్కు మళ్లీ పూర్వవైభవం వస్తుందని మైలార్ దేవుపల్లి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు యాదగిరి భాస్కర్ అన్నారు.ఆదివారం వరంగల్లో జరిగే సభకు బయలుదేరేముందు మార్కండేయనగర్ లో బీఆర్ఎస్ జెండాను భాస్కర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ. వరంగల్ లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నేతృత్వంలో నిర్వహించే రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు.ఈ సభతో కేసీఆర్పై ప్రజల్లో ఆశలు చిగురించాయని స్పష్టంచేశారు.రజతోత్సవ సభలో కేసీఆర్ ప్రసంగంపై ప్రజల్లో ఆసక్తి నెలకొన్నదని తెలిపారు.సభకు తరలి వెళ్ళిన వారిలో మల్లేష్ ధనుంజయ సురేష్ ముదిరాజ్,అరుణ్ రెడ్డి శివకుమార్ రవికుమార్ భూసం నరేష్ కాల రాజు,బండప్ప,లోకేష్ తదితరులు ఉన్నారు.

## చేగుంట ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా తలారి లింగం ఎన్నిక.



**చేగుంట,ఏప్రిల్ 27(సూర్యరేఖ)** చేగుంట మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా తలారి లింగం మళ్లీ ఎన్నికయ్యారు ఆదివారం ఎన్నికలు నిర్వహించగా మూడోసారి తలారి లింగం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా దుంపల రాజు,అలియాస్ డిష్ రాజు ప్రధాన కార్యదర్శిగా చింతాల సిద్ధిరాములు, కోశాధికారిగా తిరుపతి,ప్రశాంత్ సహాయ కార్యదర్శి గండి వెంకటేష్,కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన ఈ సందర్భంగా తలారి లింగం మాట్లాడుతూ...నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నా సంఘ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.మీ అందరి కృషి ఎల్లవేళలా ఉండాలని ఈ స్థాయిలో ఉన్నానంటే మీ సహాయ సహకారాలు,మునుముందు మన సంఘమునకు అభివృద్ధి చేస్తానని,మనమందరం ఐక్యంగా ఉంటేనే సంఘబలం కనబడుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగరాజ్ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పాలనలో సంక్షేమం

**కాసర్ల స్వామి**



**కామారెడ్డి,ఏప్రిల్27(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో సంక్షేమంలో నడిచిందని కామారెడ్డి జిల్లా బారాస నాయకుడు 12వ వార్డు ఇంచార్జ్ కాసర్ల స్వామి అన్నారు.ఆదివారం 12వ వార్డులో పార్టీ జెండా ఎగురవేసి వరంగల్లో జరిగే పార్టీ రజోత్సవ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలతో బయలుదేరారు.అంతకుముందు ఆయన మీడియాతో మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్ల పాలనలో తెలంగాణను కేసీఆర్ దేశంలోనే నెంబర్ వన్ గా నిలబెట్టారని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రజలకు మోస పూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ త్వరలో కనుమరుగైపోతుందని ఆయన అన్నారు.ఆసరా పెన్షన్లు 2000 నుండి 4వేలకు పెంచుతానన్న ప్రభుత్వం ఇప్పటివరకు దాని ఊసే లేదని,కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తానన్న మాట ఎక్కడ పోయిందని ప్రశ్నించారు.వడ్లకు రూ.500 బోనస్ ఇస్తానన్న ప్రభుత్వం ఇప్పుడు సన్న వడ్లకే రూ.500 బోనస్ ఇచ్చి చేతులు దులుపుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఘోరంగా విఫలమైందని,రానున్న ఎన్నికల్లో కేసీఆర్ ను ఆశీర్వదించి భారత రాష్ట్ర సమితికి మద్దతు పలకాలని ఆయన అన్నారు.

# ప్రజలను తాగుబోతులను చేసిన బిఆర్ఎస్



**ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి**

**కామారెడ్డి,ఏప్రిల్27(సూర్యరేఖ)** మిగులు బడ్జెట్ గా గల తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర రావుకు దక్కుతుందని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్,తెలంగాణ ఉద్యమ రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి రవి అన్నారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో రోడ్డు భవనాల శాఖ అతిథి గృహంలో ఆదివారం సాయంత్రం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ. ఎన్నో రకాల ఆదాయం మార్గాలు గల పచ్చడి తెలంగాణను అప్పుల కుప్పగా మార్చి ప్రజలను తాగుబోతులుగా చేసిన కేసీఆర్ ప్రజలు ఆయన పద్ధతి నచ్చక అసెంబ్లీ ఎన్నికలలో ఫామ్ హౌస్కే పరిమితం చేసి బుద్ధి చెప్పినా అహంకారం ఇంకా తగ్గలేదని ఆయన అన్నారు.అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా ఎన్నికైన కేసీఆర్ ఏనాడు అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాని కేసీఆర్ ఎలా ప్రజల మనిషి అవుతాడని ఇటువంటి నాయకులకు తగిన గుణపాఠం ప్రజలే చెప్తారని ఆయన అన్నారు. అసెంబ్లీలో అడుగుపెట్టని కేసీఆర్ ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు. ఎంపీ ఎన్నికలలో ఒక్క సీటు కూడా గెలవని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికలలో అభ్యర్థులనే నిలబెట్టకపోవడం పార్టీకి పరిస్థితి ఏమిటో ప్రజలకు అర్థమైపోయిందని ఆయన అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎట్లా ఓడిపోతామని అభ్యర్థులను నిలపలేదని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభల పేరిట వేల కోట్లు అక్రమ డబ్బులు ఖర్చు చేస్తుందని ఉండడానికి ఇల్లు లేని వాడు బీఆర్ఎస్ హయాంలో ఫామ్ హౌజులు నిర్మించుకొని ఆదివారం మధ్యాహ్నం తాగుతూ సమయాన్ని అంతా వృధాగా గడిపిన వారు రాజకీయాల్లో గెలవలేకపోయారని తెలంగాణ ప్రజలను వంచించిన కేసీఆర్ మళ్లీ ఫామ్ హౌస్ కు పరిమితం కావడానికి సిద్ధంగా ఉండబోతున్నారని ఆయన హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట రూ.లక్ష కోట్ల దుర్వినియోగం చేసి కేసీఆర్ కుటుంబం దోచుకుందని ఆయన అన్నారు.10 సంవత్సరాలలో ఒక రేషన్ కార్డు ఇవ్వని బీఆర్ఎస్ ప్రజలను తాగుబోతులను చేసి గ్రామానికి బెల్టు షాపులు ఏర్పాటు చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు కేసీఆర్ నాయకత్వాన్ని అర్థం చేసుకొని మెలగాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.

# బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలకు తరలిన బిఆర్ఎస్ నాయకులు





**చేగుంట,ఏప్రిల్ 27(సూర్య రేఖ)** మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు మండల కేంద్రంలో చేగుంట బీఆర్ఎస్ తాజా మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్,చేగుంట పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బీఆర్ఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించి వరంగల్ లో జరిగే రజతోత్సవ సభకు మండలం నుండి బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నామన్నారు.బీఆర్ఎస్ 25 సంవత్సరాలు పార్టీ పూర్తి చేసుకున్న తరుణంలో కేసీఆర్ మళ్లీ సింహంల గర్జిస్తారని కేసీఆర్ మాట్లాడే మాటల కోసం యావత్ తెలంగాణ ఎదురుచూస్తుందన్నారు. కేసీఆర్ బయటకి వెళ్లడంతో తెలంగాణలో ప్రతి ఒక్కరూ కేసీఆర్ సర్కార్ నే కోరుకుంటున్నారని రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం పక్కా అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చేగుంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నారాయణ రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి,మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు రంగయ్య గారి రాజిరెడ్డి,అన్నం రవి,మహమ్మద్ అలీ,జనరల్ సింగ్,మురాడి లక్ష్మణ్ అనిల్ బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు భారీ ఎత్తున తరలివెళ్లారు.

# మన్ కీ బాత్ ను వీక్షించిన బిజెపి శివంపేట మండల నాయకులు





**శివంపేట,ఏప్రిల్27(సూర్యరేఖ)** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని భారతీయ జనతాపార్టీ శివంపేట మండల నాయకులు వీక్షించారు.ఈ మన్ కీ బాత్ ప్రోగ్రాంలో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ. కాశ్మీర్ లోని పహల్గాంలో పర్యటకులపై ఉగ్రవాద దాడి సంఘటన భారతదేశంలోని 140 కోట్ల ప్రజల హృదయాలను కలచివేసిందని,ఇలాంటి సంఘటనలు దేశంలో జరగడం ఎంతో బాధాకరమని,పాకిస్తాన్ కు తగిన బుద్ధి త్వరలోనే చెప్తామని మోదీ తెలిపారు.అనంతరం శివంపేట మండల శాఖ తరపున చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండల్ రావు,మండల అధ్యక్షులు పెద్దపులి రవి యువ నాయకులు అశోక్ సాదుల,మండల ఇంచార్జ్ సుంచు శ్రీశైలం యాదవ్,మాజీ సర్పంచ్ లు ర్యావ పనస రెడ్డి,కాషా ఆంజనేయ చారి బానోత్ గోపియా నాయక్,ఎరుకలి భిక్షపతి,మండల నాయకులు వినోద్ కుమార్,నాగేందర్ రెడ్డి బల్కంపేట భాస్కర్,దుబ్బ శేఖర్,భీమ్ రావు భాస్కర్ నాయక్ సుధాకర్ నాగరాజు సురేష్ సంజీవులు నాగరాజు భాస్క ర్ వినయ్ తేజ భిక్షపతి యాదవ్ శ్రీనివాస్ ప్రభు,రామ్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సినీ డైరెక్టర్,ప్రొడ్యూసర్ నక్కిన త్రినాధరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు



**హైదరాబాద్,ఏప్రిల్ 27 (సూర్యరేఖ)**సినీ డైరెక్టర్,ప్రొడ్యూసర్ నక్కిన త్రినాథరావు జన్మదిన సందర్భంగా ఆదివారం ప్రొడ్యూసర్ దాసరి కిరణ్ గడ్డం రవికుమార్,వై.వి.రెడ్డి,రైటర్ శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ కిరణ్,రాజేష్ తదితరులు ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సినీ పరిశ్రమలో డైరెక్టర్,ప్రొడ్యూసర్ గా మరెన్నో ప్రాజెక్టులను చేపట్టి విజయం సాధించాలని ఆకాంక్షించారు.సినీ చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేకతను చాటుకున్న నెక్కిన త్రినాథరావు ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.


## మాజీ ఎమ్మెల్యే సురేందర్ ఆధ్వర్యంలో భారీగా తరలిన పార్టీ శ్రేణులు



**కామారెడ్డి,ఏప్రిల్27(సూర్యరేఖ)**ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆధ్వర్యంలో వరంగల్లో జరిగే పార్టీ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు భారీ కాన్వాయ్ తో గ్రామ గ్రామాన పార్టీ జెండా ఎగరవేస్తూ తరలి వెళ్లారు.ఎల్లారెడ్డి నియోజకవర్గం రామారెడ్డి మండలం గొల్లపల్లి గ్రామంలో పార్టీ అధ్యక్షులు రెడ్డి మల్లేష్ పార్టీ జెండా ఎగరవేశారు. అనంతరం పార్టీ కార్యకర్తలు మరి భూమయ్య పాల మల్లేష్,అక్కల పెద్ద మల్లేష్,కందూరి నరేష్ శ్రీకాంత్ మర్రి అంజయ్య,ప్రభాకర్,రాజయ్య,బండి ఆదిరెడ్డి మధ్యపల్లి లింగం దేవాల రాజయ్య వరంగల్ సభకు బయలుదేరి వెళ్లారు.

## పుట్టినరోజు సందర్భంగా సాయిబాబా పంచలోహ ఉత్సవ విగ్రహానికి విరాళం అందజేత





**శివంపేట,ఏప్రిల్27(సూర్య రేఖ)**గురుపీఠం వ్యవస్థాపకులు జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ మనవరాలు డాక్టర్ సుధాకర్-రచితల ఏకైక కూతురు 12 వ పుట్టినరోజు సందర్భంగా అమెరికా ఫ్లోరిడా నుంచి శ్రీ గురు పీఠంలో స్థాపించబోయే శ్రీ షిరిడి సాయిబాబా పంచలోహ ఉత్సవ విగ్రహానికి రూ.17వేల రూపాయలను విరాళంగా పంపించారు. చిరంజీవి ప్రితికకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.చిరంజీవి ప్రితిక ఎంతో సంస్కారంగా మన తెలుగువారి నాట్య కళావైభవాన్ని అభ్యసిస్తూ ఉన్నతమైన విద్యా నైపుణ్యతను కనబరుస్తూ చదువులో ఉన్నత స్థాయిని కనబరుస్తున్నారు.చిరంజీవి ప్రితిక భవిష్యత్తులో ఉన్నత చదువులు అభ్యసించి ఆయురారోగ్యాలతో బంగారు భవిష్యత్తు ప్రసాదించాలని దత్త స్వరూపులు శ్రీ సాయినాధుని ప్రార్థిస్తున్నామని,చిరంజీవి ప్రితికను శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ తరపున అభినందిస్తూ ఆశీర్వదించారు.

# చైనా కు ధీటుగా భారత్ లో వరి దిగుబడులను పెంచాలి






**ఐసీఏఆర్ పూర్వ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఆర్ఎస్ పరోడా జాతీయ వరి పరిశోధన సంస్థలో గోల్డెన్ జూబ్లీ వరి వార్షిక గ్రూప్ మీటిం గ్ ను ప్రారంభించిన ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎంఎల్.జాట్**

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 27** చైనాలో వరి సగటు దిగుబడి 6 టన్నులు కాగా, భారతదేశంలో హెక్టారుకు 3.5 టన్నుల దిగుబడి మాత్రమే ఉందని,ఈ గ్యాప్ ను రకాలు,నిర్వహణ పద్ధతుల ద్వారా భర్తీ చేయాలని భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) పూర్వ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజేంద్రసింగ్ పరోడా అన్నారు. ఆల్ ఇండియా కో-ఆర్డినేటెడ్ రీసెర్చ్ ప్రాజెక్ట్ ఆన్ రైస్ డైమండ్ జూబ్లీ 60వ వార్షిక వరి పరిశోధన గ్రూప్ సమావేశాన్ని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ సెంటర్లో నిర్వహించారు.ప్రధానంగా వరి పరిశోధన సమన్వయ విభాగం వారిపై ఆలిండియా కో-ఆర్డినేటెడ్ రీసెర్చ్ ప్రాజెక్టు కింద వార్షిక సమూహ సమావేశాన్ని నిర్వహించారు.ఈ గోల్డెన్ జూబ్లీ గ్రూప్ మీటింగ్స్ ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎం.ఎల్ జాట్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా హాజరైన డాక్టర్ రాజేంద్రసింగ్ పరోడా హాజరై ప్రసంగించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పంజాబ్ రైతులు హైబ్రిడ్ వరి సాగును నిలిపివేశారని, అందుకు గల కారణాలను అన్వేషించి వాటి పరిష్కారానికి మార్గాలు చూపి పంజాబ్ లో హైబ్రిడ్ వరి సాగును పెంచే దిశగా కార్యచరణతో ముందుకు సాగాలన్నారు.ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మంగిలాల్ జాట్ మాట్లాడుతూ. వినియోగ విధానం, వాతావరణ మార్పులు క్షీణతను చాలా తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. వరి రకాలు, సాంకేతికత మార్కెట్ విధానం సామాజిక,ఆర్థిక అంశాల అభివృద్ధిని తీవ్రంగా పరిశోధించాలన్నారు. ప్రాంతాల వారిగా భారత దేశంలోని వ్యవసాయ అహార వ్యవస్థలపై దృష్టి కేంద్రీకరించాలని శాస్త్ర వేత్తలకు సూచించారు. వరి కోసం ఐదు మిలియన్ హెక్టార్ల విస్తీర్ణం తగ్గించాలని,అదే సమయంలో ఉత్పత్తులను 10 మిలియన్ టన్నులు పెంచాలన్నారు.నత్రజని వినియోగ సామార్థ్యం నీటి వినియోగ సామార్థ్యం మెడోనోజెనిసిస్ ఫాస్పరస్ వినియోగ సామర్థ్యంపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (క్రాప్ సైన్సెస్) డాక్టర్ డి.కే యాదవ మాట్లాడుతూ...వరి పరిశోధనలకు ఐసీఏఆర్ మంచి ప్రోత్సాహాన్ని అందజేస్తుందన్నారు.వరిలో జీనోమ్ ఎడిటింగ్ వంటివి భారతదేశంలో వరి పరిశోధనలకు ఊపు నిచ్చేవిగా ఉన్నాయన్నారు.1996లో విత్తన చట్టం అమలులోకి వచ్చినప్పటినుంచి భారతదేశం 1500ల వరి రకాలను విడుదల చేసిందన్నారు. వ్యవసాయ ఎగుమతుల్లో 60శాతం బియ్యం నుంచి, విదేశీ ఖజానాగా రూ. 48వేల కోట్లు సంపాదించడం జరుగుతుందన్నారు. దేశంలో హైబ్రిడ్ వరి విస్తరించాల్సిన సమయం ఇది అన్నారు. హెర్బిసైడ్లను తట్టుకునే వరి రకాలు రావాలన్నారు. ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం మాట్లాడుతూ. 2024లో భారతదేశంలో వరి ఉత్పత్తులు.నూతన వంగడాలు రైతులకు చేసిన మేళ్ల కు సంబందించిన నివేధికను వివరించారు. భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాల గురించి దిశానిర్దేశం చేశారు.వరి ఉత్పత్తులను పెంచడానికి దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలను చేపడుతున్న సంస్థ రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధన సంస్థ అని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ ఆల్దాస్ జానయ్య మాట్లాడుతూ..రాష్ట్రంలో వ్యవస్థీకృత వరి పరిశోధన కోసం 1928లో నిజాం పాలనలో ప్రారంభించడం జరిగిందన్నారు. హిమాయత్ సాగర్ డ్యాం నిర్మాణం వల్ల రైతులు వరి సాగు చేపట్టారని గుర్తు చేశారు.నేడు తెలంగాణ దేశంలోనే మిగులు బియ్యం ఉత్పత్తి చేసే రాష్ట్రంగా మారిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆచార్య ఎనీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మి దేవి,ప్రముఖ శాస్త్రవేత్తలు డాక్టర్ ఏకే సింగ్,డాక్టర్ ఎస్.కే ప్రధాన్,అజయ్ బలోటియా తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం




**రామాయంపేట,ఏప్రిల్27(సూర్యరేఖ)** రామాయంపేట మండలం దామర చెరువు గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన పిట్ల పోచయ్య మృతి చెందిన విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,మెదక్ నియోజకవర్గ ఇంచార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆ కుటుంబానికి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుల ద్వారా రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాకాల రామారావు,నీలరాజు,కర్రోల్ల నర్సింలు ఎల్లగౌడ్ జె.సందీప్ కె.స్వామి,కుస్తీ సత్తయ్య దుర్గాప్రసాద్ నరేష్ రాజు,నారాయణ,కుమ్మరి స్వామి,రవీందర్ సిద్ధారాములు యం.కృష్ణ స్వామిగౌడ్,శ్రీకాంత్,జాన్ శాంతి,బాబి నగేష్ స్వామి ప్రవీణ్ దేవసోత్ రాజ్యు,రాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**రామాయంపేట,ఏప్రిల్27(సూర్యరేఖ)**రామాయంపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక బస్టాండ్ వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ పార్టీ జెండాను ఆవిష్కరణ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చలో వరంగల్ బిఆర్ఎస్ నాయకులు ఏర్పాటు చేసిన రజతోత్సవ భారీ బహిరంగ సభకు పార్టీ నాయకులు కార్యకర్తలు 1200 వందల మందితో కలిసి వరంగల్ సభకు రామాయంపేట నుండి బయలుదేరి వెళుతున్నట్లు తెలిపారు.రాబోయే రోజుల్లో మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే రానుందని అప్పుడు పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ఆయన అందించి అభివృద్ధి చేస్తారని మేము ఆశిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే అవార్డు అందుకున్న సరిత



**మందమర్రి,ఏప్రిల్27(సూర్యరేఖ)**సామాజిక స్పృహను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తూ,సేవ కార్యకర్తల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రజల మన్ననలు పొందిన సామాజిక కార్యకర్త మందమర్రి పట్టణానికి చెందిన బత్తుల సరిత మహాత్మా జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ -2025 అవార్డును అందుకున్నారు.అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రాజమండ్రిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు సరోజనమ్మ చేతుల మీదుగా సరిత అవార్డును అందుకున్నారు.సాయం చేసే చేతులు మిన్న అంటూ సామాజిక సేవా రంగంలో సరిత చేసిన విశేష సేవలను గుర్తించి ఈ అవార్డును అందజేశారు.వీరు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ముదిరాజ్ సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా తలారి లింగం



**చేగుంట,ఏప్రిల్27(సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో ముదిరాజ్ యువజన సంఘం నూతన ఎన్నికలు నిర్వహించారు.ఓటింగ్ ద్వారానే ముచ్చటగా మూడోసారి ముదిరాజ్ అధ్యక్షుడు తలారి లింగం గెలుపొందాడు.అధ్యక్షుడు తలార్ లింగం మాట్లాడుతూ..తనపై నమ్మకం ఉంచి నన్ను మూడోసారిగా అధ్యక్షుడిగా గెలిపించినందుకు కష్ట సుఖాల్లో ఎటువంటి ఇబ్బందులు రాకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటానని సంఘంను డెవలప్మెంట్లో ముందుకు తీసుకెళ్తానని అన్నారు.అనంతరం సంఘం నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు దుంపల రాజు,ప్రధాన కార్యదర్శి చింతాల సిద్ధిరాములు,కోశాధికారి తిరుపతి ప్రశాంత్,సహాయ కార్యదర్శి గండి వెంకటేష్,సంఘం నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్లో ప్రవేశ పరీక్షలు ప్రశాంతం



**రామాయంపేట,ఏప్రిల్27(సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని కోమటిపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ లో 2025 సంవత్సరం ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.ఉదయం 6వ తరగతి ప్రవేశం కోసం 198 మంది దరఖాస్తు చేసుకోగా 184 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.అదేవిధంగా మధ్యాహ్నం 7వ తరగతి నుండి 10వ తరగతి ప్రవేశ పరీక్షల కోసం 209 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకోగా 184 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై పరీక్షలు వ్రాసినట్లు పేర్కొన్నారు.ఈ ప్రవేశ పరీక్షలకు హాజరైన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు.

## రాయల్ ఎన్‌ఫీల్డ్ హంటర్ 350 వచ్చేసింది!

భారత్‌కు చెందిన ప్రముఖ టూవీలర్ తయారీ కంపెనీ రాయల్ ఎన్‌ఫీల్డ్ పాపులర్ మోడల్ అయిన హంటర్ 350 అప్‌డేట్ వెర్షన్‌ను భారత్‌లో రిలీజ్ చేసింది.ముంబయి, ఢిల్లీల్లో 'హంటర్స్‌హుడ్' ఫెస్టివల్ నిర్వహించి.. హంటర్ 350 బైక్‌ని లాంచ్ చేసింది. ఈ బైక్ రియో వైట్, టోక్యో బ్లాక్, లండన్ రెడ్ రంగుల్లో అందుబాటులో ఉండనున్నది. పాత మోడల్‌తో పోలిస్తే ఇందులో పలు మార్పులు చేసింది. మెరుగైన రైడింగ్ కోసం ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్స్, ట్రిప్పర్ నావిగేషన్ పాడ్, టైప్-సీ యూఎస్‌బీ సపోర్ట్ అందించింది. గ్రౌండ్ క్లియరెన్స్‌ని 10 ఎంఎంకి పెంచింది. అలాగే, రియర్‌లో సస్పెన్షన్‌లో సైతం మార్పులు చేసింది. దాంతో పాటు సీట్ కంఫర్ట్ ఉండేలా మార్పులు చేసింది. రాయల్ ఎన్‌ఫీల్డ్ 350సీసీ రేంజ్‌లో స్లిప్పర్-అసిస్ట్ క్లచ్ ఉన్న తొలి బైక్ ఇదే కావడం విశేషం. అయితే, కంపెనీ ఇంజిన్‌లో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదు.

# హిట్ డైరెక్టర్‌తో నాగార్జున కొత్త సినిమా



'నా సామిరంగ' సినిమా తర్వాత నాగార్జున హీరోగా నటించనున్న చిత్రంపై ఇప్పటివరకూ ఎలాంటి స్పష్టత లేదు. గత ఏడాది సంక్రాంతికి (జనవరి 14) విడుదలైన 'నా సామిరంగ' చిత్రం హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం నాగార్జున హీరోగా ఏ సినిమానూ సెట్స్‌లో లేదు కానీ, రజనీకాంత్ 'కూలీ' చిత్రంతో పాటు ధనుష్‌తో కలిసి 'కుబేర' సినిమాలో నటిస్తున్నారు. కాగా సోలో హీరోగా చేసేందుకు పలువురు దర్శకులు చెప్పిన కథలు విన్నప్పటికీ అధికారికంగా ఎవరికీ పచ్చజెండా ఊపలేదు ఆయన. ఇదిలా ఉంటే... 'హిట్, హిట్ 2, సైంధవ్' తదితర చిత్రాల ఫేమ్ శైలేష్ కొలను దర్శకత్వంలో నాగార్జున ఓ సినిమా చేయనున్నారనే టాక్ తాజాగా తెరపైకి వచ్చింది. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో ఈ చిత్రం రూపొందనుందని భోగట్టా. గతంలో నాగార్జునకి వినిపించిన ఓ కథకి మరిన్ని మార్పులూ చేర్పులూ చేసి, తాజాగా ఫైనల్ స్క్రిప్ట్‌ని వినిపించారట శైలేష్. ఈ కథ నాగార్జునకి నచ్చడంతో ఓకే చెప్పారట. బీహార్ రాష్ట్రంలో జరిగిన ఓ హత్య ఘటన నేపథ్యంలో ఈ కథ సాగుతుందని టాక్. నాగార్జున పాత్ర పవర్‌ఫుల్‌గా ఉండేలా శైలేష్ స్క్రిప్ట్ సిద్ధం చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. మరి... నాగార్జున సోలో హీరోగా తెరకెక్కనున్న చిత్రానికి శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తారా? అనేది తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాలి. ఇక నాని హీరోగా శైలేష్ కొలను దర్శకత్వం వహించిన తాజా చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్' మే 1న విడుదల కానుంది.

# ఈడీ అధికారులకు నటుడు మహేశ్ బాబు లేఖ



టాలీవుడ్ అగ్ర కథానాయకుడు మహేశ్ బాబు నేడు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు డుమ్మాకొట్టిన విషయం తెలిసిందే. ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ సాయి సూర్య డెవలపర్స్ అనే కంపెనీకి మహేశ్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించినందుకు గాను ఈ నెల 22న మహేశ్ బాబుకు ఈడీ నోటీసులు జారీ చేసింది. నోటీసుల ప్రకారం, మహేశ్ బాబు ఈరోజు ఉదయం 10:30 గంటలకు బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయానికి విచారణకు హాజరు కావాల్సి ఉంది. అయితే, నిర్ణీత సమయం ముగిసినప్పటికీ ఆయన విచారణకు హాజరుకాలేదు. ఇదిలావుంటే తాజాగా మహేశ్ బాబు ఈడీ విచారణకు హాజరుకాకపోయినందుకు లేఖ రాశాడు. ఈ లేఖలో ప్రస్తుతం తాను సినిమా షూటింగ్‌లో బిజీగా ఉండి విచారణకు హాజరుకాలేకపోయానని మహేశ్ వెల్లడించాడు. రేపు కూడా షూటింగ్ బిజీలో ఉండడంతో విచారణకు మరో తేదీని ఇవ్వాలని మహేశ్ లేఖలో కోరాడు. సురానా గ్రూప్, సాయి సూర్య డెవలపర్స్ కంపెనీల ప్రమోషన్ కోసం మహేశ్ బాబు చెక్కుల రూపంలో రూ. 3.4 కోట్లు, నగదు రూపంలో రూ. 2.5 కోట్లు కలిపి మొత్తం రూ. 5.90 కోట్ల పారితోషికం తీసుకున్నట్లు ఈడీ అధికారులు గుర్తించారు. మనీ లాండరింగ్‌కు పాల్పడిన ఈ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టేలా ప్రజలను ప్రభావితం చేశారని, ప్రమోషన్ల పేరుతో భారీగా డబ్బులు తీసుకున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఈ నెల 22న మహేశ్ బాబుకు ఈడీ నోటీసులు జారీ చేసింది.

# శ్రీలీలకు బాలీవుడ్‌లో మరో బంపర్ ఆఫర్!

టాలీవుడ్‌లో వరుస చిత్రాలతో దూసుకుపోతున్న యంగ్ హీరోయిన్ శ్రీలీల బాలీవుడ్‌లోనూ తన సత్తా చాటేందుకు సిద్ధమవుతోంది. పుష్ప 2లోని కిస్సిక్ పాటకు దేశవ్యాప్తంగా వచ్చిన క్రేజ్‌తో ఆమెకు బాలీవుడ్‌లో అవకాశాలు క్యూ కడుతున్నాయి. ఇప్పటికే కార్తీక్ ఆర్యన్‌తో కలిసి ఓ చిత్రంలో నటిస్తున్న శ్రీలీలకు తాజాగా మరో భారీ ఆఫర్ వచ్చినట్లు తెలుస్తోంది. 'డ్రీమ్ గర్ల్' ఫేమ్ రాజ్ శాండిల్య దర్శకత్వంలో సిద్ధార్థ్ మల్హోత్రా హీరోగా ఓ చిత్రం తెరకెక్కనుంది. ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర కోసం శ్రీలీల, అనన్య పాండేలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే, ప్రధాన హీరోయిన్‌గా శ్రీలీలకే అవకాశం దక్కే సూచనలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. రాజ్ శాండిల్య కామెడీ చిత్రాలకు పేరుగాంచిన దర్శకుడు కావడంతో, ఈ చిత్రం కూడా అదే తరహాలో ఉండనుందని తెలుస్తోంది. ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉండనున్నారని టాక్. శ్రీలీల ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుసగా కనిపిస్తోంది. కార్తీక్ ఆర్యన్‌తో కలిసి చేస్తున్న సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రం విడుదల కాకముందే మరో స్టార్ హీరోతో నటించే అవకాశం దక్కించుకోవడం విశేషం. ఇక టాలీవుడ్‌లోనూ శ్రీలీల బిజీగానే ఉంది. ప్రస్తుతం మాస్ మహారాజ రవితేజతో కలిసి 'మాస్ జాతర' అనే చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్లు, టీజర్, పాటలు ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని క్రియేట్ చేశాయి. దీంతో పాటు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్'తో పాటు మరికొన్ని తెలుగు ప్రాజెక్టులు కూడా శ్రీలీల చేతిలో ఉన్నాయి. శ్రీలీల దూకుడు చూస్తుంటే, రష్మిక మందన్నలాగే ఆమె కూడా బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా ఎదుగుతుందో లేదో వేచి చూడాలి.



# మోహన్‌లాల్ కాదు... ఉపేంద్ర?



రామ్ హీరోగా రూపొందుతున్న తాజా చిత్రంలో ఉపేంద్ర ఓ లీడ్ రోల్ చేయనున్నారా? అంటే అవుననే సమాధానమే ఫిల్మ్‌నగర్ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. రామ్ హీరోగా 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' ఫేమ్ పి. మహేశ్‌బాబు దర్శకత్వంలో 'ఆంధ్రా కింగ్ తాలూకా' (ప్రచారంలో ఉన్న టైటిల్) అనే చిత్రం రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఈ పీరియాడికల్ ఫిల్మ్‌లో భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రంలో సాగర్ పాత్రలో రామ్, మహాలక్ష్మి పాత్రలో భాగ్య శ్రీ బోర్సే కనిపిస్తారు. కాగా.. ఈ సినిమాలోని ఓ కీలక పాత్ర కోసం మేకర్స్ మలయాళ స్టార్ హీరో మోహన్‌లాల్‌ను అనుకున్నారట. కానీ కొన్ని కారణాల వల్ల కుదరకపోవడంతో, కన్నడ స్టార్ ఉపేంద్రను సంప్రదించారట. ఈ పాత్ర చేసేందుకు ఉపేంద్ర సుముఖంగా ఉన్నారనే టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాలో ఉపేంద్ర చేయనున్నది సినిమా హీరో క్యారెక్టర్ అని సమాచారం. మరి... రామ్ సినిమాలో సినిమా హీరోగా ఉపేంద్ర నటిస్తారా? లెట్స్ వెయిట్ అండ్ సీ. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మే 15న రామ్ బర్త్ డేకి 'ఆంధ్రా కింగ్ తాలుకా' సినిమా గురించిన అప్‌డేట్ రావొచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# ఏపీలో నాని 'హిట్-3' టికెట్ ధరల పెంపు.?



నేచురల్ స్టార్ నాని ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం హిట్ 3. బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ హిట్ నుంచి వస్తున్న 3వ చిత్రమిది. ఈ చిత్రంలో నాని కథానాయకుడిగా నటించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు చేపట్టాడు. శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మే 01న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ సినిమా టికెట్ ధరలను పెంచినట్లు వార్తలు వైరల్ అవుతున్నాయి. తెలంగాణలో టికెట్ ధరలకు అవకాశం లేకపోగా.. ఆంధ్రప్రదేశ్‌లో ఈ సినిమా టికెట్ రేట్లు పెంపునకు ప్రభుత్వం కూడా అనుమతినిచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. భారీ అంచనాల మధ్య వస్తున్న ఈ మూవీ టికెట్లను రూ.50 నుంచి రూ.75 వరకు పెంచుకునేందుకు ఏపీ ప్రభుత్వం అనుమతి ఇవ్వనున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. కాగా దీనిపై చిత్రబృందంతో పాటు ప్రభుత్వం స్పందించాల్సి ఉంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,